కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ శుక్రవారం 18 ఏప్రిల్ 2025
సంపుటి: 15, సంచిక: 11, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

ఈ ఏటి యంగ్ గ్లోబల్ లీడర్‌గా

## రామ్మోహన్ నాయుడు

తెలుగువారికి గర్వకారణమంటూ చంద్రబాబు అభినందన



2



2

## అమెరికా పర్యటనకు రాహుల్

ఈనెల 21, 22 తేదీల్లో పయనం

# టోక్యోను మించి... హైదరాబాద్ అభివృద్ధి

### ఫ్యూచర్ సిటీలో 600 ఎకరాల్లో ప్రపంచ స్థాయి ఇండస్ట్రియల్ పార్క్



- దాదాపు వేయి కోట్ల ప్రారంభ పెట్టుబడితో మారుబెనీ కంపెనీ ప్రాజెక్టు
- సుమారు 30 వేల మందికి ఉద్యోగాలు లభించే అవకాశం
- ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఫార్మా, ప్రెసిషన్ ఇంజనీరింగ్, ఏరోస్పేస్ , డిఫెన్స్ రంగాలపై దృష్టి
- లెటర్ ఆఫ్ ఇంటెండ్ పై సీఎం సమక్షంలో అధికారులు, కంపెనీ ప్రతినిధుల సంతకాలు
- జపాన్‌లో తొలిరోజే కీలక విజయం.. సిఎం రేవంత్‌తో కంపెనీ ప్రతినిధుల భేటీ

**హైదరాబాద్ ఏప్రిల్ 17 నిఘా న్యూస్):** నిఘా రేవంత్ రెడ్డి బృందం జపాన్ పర్యటనలో తొలి రోజునే కీలకమైన పెట్టుబడుల ఒప్పందం కుదిరింది. జపాన్ కు చెందిన వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ తెలంగాణలో పెట్టుబడులకు ముందుకొచ్చింది. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసేందుకు మారుబేని కంపెనీ సంసిద్ధత తెలిపింది. టోక్యోలో ఆ కంపెనీ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుసుకున్నారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు, పెట్టుబడులపై చర్చించారు. దాదాపు రూ. 1,000 కోట్ల ప్రారంభ పెట్టుబడితో మారుబెనీ కంపెనీ ఈ ప్రాజెక్టును చేపట్టనుంది. దశల వారీగా ఫ్యూచర్ సిటీలో 600 ఎకరాల్లో ప్రపంచ స్థాయి, నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసుకుంది. అందుకు సంబంధించిన లెటర్ ఆఫ్ ఇంటెండ్ పై ముఖ్యమంత్రి సమక్షంలో ప్రభుత్వ అధికారులు, కంపెనీ ప్రతినిధులు సంతకాలు చేశారు. జపాన్ కంపెనీలతో పాటు ఇతర మల్టీ నేషనల్ కంపెనీలు హైదరాబాద్‌లో తమ తయారీ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు వీలుగా ఈ ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి చేస్తారు. దీంతో దాదాపు రూ. ఐదు వేల కోట్లకు పైగా పెట్టుబడును ఆకర్షించే అంచనాలున్నాయి. మారుబేని ఇండస్ట్రియల్ పార్క్ ప్రధానంగా ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఫార్మా, ప్రెసిషన్ ఇంజనీరింగ్, ఏరోస్పేస్ , డిఫెన్స్ రంగాలపై దృష్టి ..మిగతా 2లో




## ఆక్రమిత కాశ్మీర్‌ను... పాకిస్తాన్ ఖాళీ చేయాలి

### కాశ్మీర్‌పై పాక్ ఆర్మీ చీఫ్ చేసిన వ్యాఖ్యలకు భారత్ కౌంటర్

**న్యూఢిల్లీ ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ మరోసారి కశ్మీర్ విషయాన్ని లేవనెత్తుతూ, దానిపై తమ వైఖరి ఎలాంటి మార్పులేని దృక్పథాన్ని ప్రకటించారు. ఇస్లామాబాద్‌లో జరిగిన ఓవర్సీస్ పాకిస్థానీయుల కన్వెన్షన్‌లో ఆయన చేసిన వ్యాఖ్యలు కొత్తవేమీ కాకపోయినా, మళ్లీ అదే రాగం పాడుతుండటమే పెద్దగా చర్చనీయాంశంగా మారింది. కశ్మీర్ తమకు జీవనాడి వంటిదని, దాన్ని మరచిపోమని మునీర్ స్పష్టం చేశారు. అంతర్జాతీయ వేదికలపై పాక్ యొక్క వ్యాఖ్యలకు పెద్దగా స్పందన లేకపోయినా, మునీర్ మాత్రం మరోసారి దేశీయ వేదికపై ఈ అంశాన్ని జోరుగా లేపారు. "కశ్మీర్ సోదరులను వదిలేశాము అనే ఆలోచనే లేదు అంటూ ఆయన బలమైన వ్యాఖ్యలు చేశారు. ఇందులో భారత్‌ను ప్రత్యక్షంగా టార్గెట్ చేయకపోయినా, పరోక్షంగా మాత్రం తమ మొండి వైఖరిని బలపరుస్తూ వ్యాఖ్యానించారు. ఈ మేరకు తమ విధానంలో ఎలాంటి వెనుకడుగు లేదన్న సంకేతాలే ఇచ్చారు. పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ కశ్మీర్‌పై చేసిన వ్యాఖ్యలకు భారత్ తీవ్రంగా స్పందించింది. చట్టవిరుద్ధంగా ఆక్రమించిన భూభాగాన్ని ఖాళీ చేయడమే కశ్మీర్‌పై దాయాదికి ఉన్న ఏకైక సంబంధమని విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు. కశ్మీర్ భారత భూభాగమని, విదేశీ భూమిని జీవనాడిగా ఎలా పరిగణిస్తారని ఆయన ప్రశ్నించారు. ఐరాస వేదికగా భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ కూడా పాక్‌కి గట్టి హెచ్చరికలు జారీ చేశారు. జమ్మూ కశ్మీర్ భారత్ లోనే అంతర్భాగమని, పాక్ ఆక్రమిత ప్రాంతాన్ని ఖాళీ చేయాల్సిందేనని చెప్పారు. ఇటీవల కేంద్ర రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ కూడా పీఓకే లేకుండా జమ్మూకశ్మీర్ అసంపూర్ణమని వ్యాఖ్యానించారు. పాక్ ఆ ప్రాంతాన్ని ఉగ్రవాద శిక్షణ కేంద్రంగా ఉపయోగిస్తోందని ..మిగతా 2లో

## వక్ఫ్ బోర్డుతో ఒవైసీ బ్రదర్స్‌కే లాభం

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



2



## గ్రూప్-1 నియామకాలకు బ్రేక్

పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఆదేశించిన హైకోర్ట్

2

## న్యాయస్థానాలు రాష్ట్రపతిని నిర్దేశించలేవు

జడ్జిల ఇంట్లో డబ్బులు దొరికిన దర్యాప్తు ఉండదా.. ఉపరాష్ట్రపతి ధన్ ఖడ్



2

## కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలే కూలుస్తారు

ప్రభుత్వాన్ని కూల్చాల్సిన ఖర్మ మాకు లేదు : కేటీఆర్



**హైదరాబాద్ ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** సుప్రీం తీర్పుతో సర్కార్ కళ్లు తెరవాలి విరీడియా సమావేశంలో బిఆర్ఎస్ నేత కెటిఆర్ తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ ను కూల్చే ఆలోచన తమకు లేదని అవసరమైతే ప్రజలే కూలుస్తారని,మాజీ మంత్రి కేటీఆర్. అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలే ఆగ్రహంగా ఉన్నారని చెప్పారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చెప్పింది నిజమేనన్నారు. కాంగ్రెస్ సర్కార్ ను కూలగొట్టేందుకు ప్రజలే చందాలు కూడా ఇస్తామంటున్నారని చెప్పారు. కానీ ఐదేళ్లు రేవంతే సీఎంగా ఉండాలని తాను కోరుకుంటున్నానని చెప్పారు. ఈ దిక్కుమాలిన ప్రభుత్వాన్ని కూలగొట్టాల్సిన కర్మ కానీ అవసరం కానీ తమకు లేదన్నారు. సీఎంకు దమ్ముంటే సెక్యూరిటీ–లేకుండా గ్రామాల్లోకి రావాలి..అపుడే జనం ఏమనుకుంటున్నారో తెలుస్తదన్నారు. కొందరు పోలీసులు రేవంత్ రెడ్డి సైన్యంలా పనిచేస్తున్నారని అన్నారు. ఇష్టానుసారం కేసులు పెట్టిన వారిపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామన్నారు రేవంత్ రెడ్డి ప్రైవేట్ సైన్యంలా పనిచేస్తే పోలీసులు ఊచలు లెక్కించాల్సి ..మిగతా 2లో

# వక్ఫ్ చట్టం అమలుపై సుప్రీం కోర్టు స్టే

### చట్ట సవరణకు ముందు అనేక చర్చలు పూర్తి వివరాలు అందించేందుకు వారం సమయం

**న్యూఢిల్లీ ఏప్రిల్ 17(నిఘా న్యూస్):** పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ.. దాఖల్కైన పిటిషన్లపై సుప్రీంకోర్టు గురువారం విచారణ చేపట్టింది. అందులోభాగంగా సుప్రీంకోర్టులో వాదనలు ప్రారంభమైనాయి. అయితే వక్ఫ్ చట్టం లోని కొన్ని అంశాలపై స్టే ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇస్తామని బుధవారం సిజెఐ ధర్మాసనం స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్రం ప్రభుత్వం తరపున ఎస్ జి తుషార్ మెహతా వాదిస్తున్నారు. ఆ క్రమంలో కొన్ని సెక్షన్లను మాత్రమే చదివి నిర్ణయం తీసుకోవద్దని ఆయన ధర్మాసనాన్ని కోరారు. ఈ విషయంలో అనేక సవరణలు,కమిటీల ఏర్పాట్లు–,లక్షల సంఖ్యలో అభ్యర్థనలు ఉన్నాయని గుర్తు ..మిగతా 2లో






## మోదీ తీరుపై మండిపడ్డ పిసిసి చీఫ్

### రాహుల్‌కు ఇమేజీని తట్టుకోలేకే కుట్ర కేసులు

సోనియా, రాహుల్‌లపై ఈడీ ఛార్జ్‌షీటు

హైదరాబాద్ ఈడీ కార్యాలయం ముందు కాంగ్రెస్ ధర్నా

**హైదరాబాద్ ఏప్రిల్ 17(నిఘా న్యూస్):** నేషనల్ హెరాల్డ్ కేసులో ఏఐసీసీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ పేర్లను ఛార్జ్‌షీట్‌లో చేర్చడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు హైదరాబాద్‌లో ధర్నా చేపట్టారు. ఏఐసీసీ పిలుపు మేరకు బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ నేతృత్వంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ విరీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ..మిగతా 2లో

## గోవుల మృతిపై తిరుపతిలో ఉద్రిక్తత



పరస్పరం రోడ్డెక్కిన వైసీపీ కూటమి నేతలు సవాల్ స్వీకరించిన భూమన విసిరిన టీడీపీ మందీమార్బలం లేకుండా వెళ్లాలని భూమనకు సూచన

2

## ప్రైవేటుపరం కాకుండా... గచ్చిబౌలి భూములను కాపాడాం

బీఆర్ఎస్ హయాంలో అడ్డగోలుగా భూముల అమ్మకాలు
పీసీసీచీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

2

# టోక్యోను మించి హైదరాబాద్ అభివృద్ధి

మొదటి పేజీ తరువాయి...

పెడుతుంది. అధునాతన తయారీ రంగాల్లో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు నైపుణ్యం కలిగిన ఉపాధి అవకాశాలను సృష్టించాలనే తెలంగాణ లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టు చేపడుతారు. చర్చల సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్‌లో కొత్తగా అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీకి మారుబేనికి స్వాగతం పలికారు. ఫ్యూచర్ సిటీలో అభివృద్ధి చేసే మొట్టమొదటి పార్కు ఇదేనని అన్నారు. దీంతో తెలంగాణలో దాదాపు 30 వేల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి వస్తాయని, జీవనోపాధి మెరుగు పడుతుందని అన్నారు. తెలంగాణలో వ్యాపారానికి అనువైన అవకాశాలున్నాయని మారుబేనికి ప్రభుత్వం తరఫున తగినంత మద్దతు ఉంటుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. దేశంలోనే మొట్టమొదటి నెట్ జీరో సిటీగా ఫ్యూచర్ సిటీ- అభివృద్ధి చెందుతుందని, అందులో మారుబేని పెట్టు-బడులకు ముందుకురావటం సంతోషంగా ఉ ఒదన్నారు. భారత దేశంతో జపాన్ కు ఏళ్లకేళ్లుగా ఉన్న స్నేహ సంబంధాల దృష్ట్యా పెట్టుబడిదారులు తెలంగాణను తమ స్వస్థలంగానే భావిస్తారని ముఖ్యమంత్రి మాటిచ్చారు. తెలంగాణ, హైదరాబాద్ ను అభివృద్ధి చేసేందుకు ముఖమంత్రి రేవంత్ రెడ్డి ఎంచుకున్న దార్శనికతకు మారుబేని నెక్స్ట్ జనరేషన్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ద్యైసకాకురా అభినందించారు. తెలంగాణలో పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శించారు. అక్కడున్న అవకాశాలను వినియోగించుకునేందుకు ముందు వరుసలో ఉ ఒటామని అన్నారు. మారుబేని కంపెనీ ప్రపంచ వ్యాప్తంగా 65 దేశాలలో 410 కి పైగా గ్రూప్ కంపెనీల ద్వారా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఆహారం, వ్యవసాయ ఉత్పత్తులు, లోహాలు, గనులు, ఇంధనం, విద్యుత్తు, కెమికల్స్, మౌలిక సదుపాయాలు, ఫైనాన్స్ లీజింగ్, రియల్ ఎస్టేట్, ఏరోస్పేస్ , మొబిలిటీ- రంగాలలో ఈ కంపెనీ అగ్రగామిగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 50 వేల మందికి పైగా ఉద్యోగులను నియమించింది.




## ఈ ఏటి యంగ్ గ్లోబల్ లీడర్‌గా రామ్మోహన్ నాయుడు

### తెలుగువారికి గర్వకారణమంటూ చంద్రబాబు అభినందన

**అమరావతి ఏప్రిల్ 17(నిఘా న్యూస్):** దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సు ద్వారా ఈ ఏడాది యంగ్ గ్లోబల్ లీడర్‌గా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో ఆయనకు ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు. గురువారం తన ఎక్స్ ఖాతా వేదికగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయడుకు సీఎం చంద్రబాబు నాయుడు స్పందించారు. ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు మన దేశానికి, మరి ముఖ్యంగా మన తెలుగు జాతికి గర్వ కారణమని ఆయన స్పష్టం చేశారు. ప్రజా సేవను అంకిత భావంతో చేస్తున్నారంటూ రామ్మోహన్ నాయుడుపై ఆయన ప్రశంసల జల్లు కురిపించారు. ఇది దేశంలోని యూవతకు స్ఫూర్తి నిస్తుందన్నారు. మన రాష్ట్రంతో పాటు దేశ పురోగతికి కృషి చేస్తూ, ప్రపంచ వేదికపై భారత్ స్వరాన్ని వినిపిస్తూ ఆయన నిరంతరం విజయాలను సాధించాలని కోరుకొంటున్నట్లు- సీఎం చంద్రబాబు వెల్లడిరచారు. ఈ ఏడాది జనవరిలో యూరప్‌లోని దావోస్ వేదికగా ప్రపంచ ఆర్థిక సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్ తదితరులు హాజరయ్యారు. అలాగే కేంద్ర ప్రభుత్వం నుంచి పలువురు కేంద్రమంత్రులు సైతం వెళ్లారు. వారిలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఉన్నారు. అయితే ఈ ప్రపంచ ఆర్థిక సదస్సు ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయి.

## అమెరికా పర్యటనకు రాహుల్

### ఈనెల 21, 22 తేదీల్లో పయనం

**న్యూఢిల్లీ ఏప్రిల్ 17(నిఘా న్యూస్):** కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోమారు అమెరికా పర్యటనకు వెళ్లనున్నారు. ఈ మేరకు ఆయన పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ఖరారైంది. ఆయన ఈనెల 21 నుంచి 22 వరకు అగ్రరాజ్యం యూఎస్‌లో పర్యటించనున్నారు. ఆ పార్టీ నేత పవన్ ఖేడా గురువారం ఎక్స్ వేదికగా ఈ విషయాన్ని వెల్లడిరచారు. ఏప్రిల్ 21, 22 తేదీల్లో రాహుల్‌గాంధీ యూఎస్ లో పర్యటిస్తారని ఖేడా తెలిపారు. ఈసందర్భంగా ఆయన రోడ్ ఐలాండ్‌లోని బ్రౌన్ యూనివర్సిటీని సందర్శిస్తారన్నారు. ఆ వర్సిటీలోని విద్యార్థులు, అధ్యాపకులతో మాట్లాడతారని తెలిపారు. దీనికి ముందు ఆయన ఎన్నారై సంఘ సభ్యులతో పాటు ఇండియా ఓవర్సీస్ కాంగ్రెస్ సభ్యులతోను సమావేశమవుతారని వెల్లడిరచారు.

## ప్రైవేటుపరం కాకుండా... గచ్చిబౌలి భూములను కాపాడాం

### బిఆర్ఎస్ హయాంలో అడ్డగోలుగా భూముల అమ్మకాలు
### పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

**హైదరాబాద్ ఏప్రిల్ 17(నిఘా న్యూస్):** కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని ప్రైవేటుపరం చేసే ఆలోచన ప్రభుత్వానికి లేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ అన్నారు. ప్రైవేటు వ్యక్తిపరం అవుతున్న భూములను కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడు కుందని చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అప్పనంగా భూములను అమ్మడం జరగలేదని అన్నారు. గాంధీ భవన్‌లో ఆయన విలేడియాతో మాట్లాడుతూ ఏఐ ఫేక్ వీడియోలు చూసి ప్రధాని మోదీ కూడా పొరపాటు పడ్డారన్నారు. ఫేక్ వీడియోలు అని తెలిశాక, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఎక్స్‌లో పెట్టిన వీడియోలు తొలగించినట్లు చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చాక కూడా భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. గత భారాస ప్రభుత్వం హైదరాబాద్ చుట్టూ వేల ఎకరాల భూములను విక్రయించింది. కేటీఆర్ తన అనుయాయులకు వేల ఎకరాలను అప్పనంగా కట్టబెట్టారు. ఎకరం రూ.100 కోట్లు పలికే భూములను రూ.30 లక్షలకే విక్రయించారు. భారాస ప్రభుత్వానికి హైకోర్టు ఎన్నోసార్లు మొట్టికాయలు వేసిందని మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు.

## వక్ఫ్ చట్టం అమలుపై సుప్రీం కోర్టు స్టే

మొదటి పేజీ తరువాయి...

చేశారు. గ్రామాలకు గ్రామాలను వక్ఫ్ ఆస్తులుగానూ, వ్యక్తిగత ఆస్తులను తీసుకున్నారని వివరించారు. ఇది ప్రజలపై ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. ప్రత్యక్షంగా గానీ పరోక్షంగా గానీ స్టే ఇవ్వడం కఠినమైన నిర్ణయం అని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో దయచేసి తనకు ఒక వారం సమయం ఇవ్వాలని ధర్మాసనాన్ని కోరారు. అలాగే తన వాదనలతో పాటు డాక్యుమెంట్లను సమర్పించడానికి సైతం అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. ఆ వెంటనే సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ స్పందిస్తూ మేము పరిస్థితి మారిపోవాలని కోరుకోవడం లేదన్నారు. ఐదేళ్ల వరకు ప్రొవిజన్స్ ఉన్నాయని తమకు తెలుసునని స్పష్టం చేశారు. వాటిని తాము స్టే చేయడం లేదని స్పష్టం చేశారు. చీఫ్ జస్టిస్ వ్యాఖ్యలపై ఎస్ జీ తుషార్ మెహతా స్పందిస్తూ దయ చేసి తమ వాదనను వినాలని కోరారు. ఒక వారం రోజుల్లో ఎలాంటి మార్పు ఉండదని పేర్కొన్నారు. అలాగే తాము ఎలాంటి నియామకాలు చేయమని ధర్మాసనానికి విన్నవించారు. ఇంతలో చీఫ్ జస్టిస్ జోక్యం చేసుకొని, తదుపరి విచారణ వరకు ఎలాంటి మార్పులు వద్దన్నారు. దీంతో ఎస్ జీ తుషార్ మెహతా స్పందిస్తూ ఏ రాష్ట్రం అయినా నియామకాలు చేస్తే అవి చట్టబద్ధమైనవిగా పరిగణించ కూడదన్నారు. తాను ఈ ప్రకటన చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. దీంతో కౌంటర్ దాఖలు చేయడానికి సుప్రీంకోర్టు ధర్మాసనం వారం రోజులు సమయం ఇచ్చింది. అలానే తదుపరి విచారణ తేదీ వరకు ఎలాంటి నియామకాలు జరగకూడదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇక తదుపరి విచారణ తేదీ వరకు యూజర్ వై వక్ఫ్‌గా పర్కొన్నవాటితో పాటు నోటిఫికేన్ ద్వారా రిజిస్టర్ చేయబడినవి. డీ నోటిఫై చేయకూడదంటూ సుప్రీం కోర్టు ఆదేశించింది. మరోవైపు,అంత వరకు వక్ఫ్ ఆస్తుల్లో ఎటువంటి మార్పులు చేయవద్దని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. వర్క్ బోర్డులో ఎటు-వంటి నూతన నియామకాలు చేయొద్దని సూచించింది. ఇక వక్ఫ్ సవరణ చట్టంపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. పిటిషనర్లు లేవనెత్తిన అంశాలపై వారం రోజుల్లో వివరణాత్మక సమాధానం ఇవ్వాలని కేంద్రానికి సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

## ఆక్రమిత కాశ్మీర్‌ను పాకిస్తాన్ ఖాళీ చేయాలి

మొదటి పేజీ తరువాయి...

ఆరోపించారు. ముంబయి దాడుల్లో పాత్ర వహించిన తహవ్వూర్ రాణాను పాక్ ఇప్పటికీ రక్షిస్తోందని జైస్వాల్ మండిపడ్డారు. అలాగే ఆర్థిక నేరగాడు మెహుల్ ఛోక్సీ అరెస్ట్ అయ్యాడని, అతడిని భారత్‌కు తీసుకురావడంపై బెల్జియం ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నామని వెల్లడించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలే కూలుస్తారు

మొదటి పేజీ తరువాయి...

వస్తదని హెచ్చరించారు. . వ్యాపారవేత్తలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు,బిల్డర్లు తెలంగాణలోని%ఇ% సర్కార్ పట్ల అసంతృప్తిగా ఉన్నారని.. ప్రభుత్వాన్ని కూల్చాలంటూ తమకు సలహాలు ఇస్తున్నారని కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే..దీనిపై కాంగ్రెస్ నేతలు గట్టిగానే కౌంటర్ ఇవ్వడంతో మళ్లీ కొత్త ప్రభాకర్ రెడ్డి మాట మార్చి తమకు ప్రభుత్వాన్ని కూల్చాలనే ఆలోచన లేదని అన్నారు. ఈ క్రమంలో గురువారం తెలంగాణ భవన్ లో జరిగిన విలేడియా సమావేశంలో కెటిఆర్ మాట్లాడుతూ 'అధికార మదంతో విర్రవీగితే ప్రజాస్వామ్యంలో వారికి తావు లేదని అన్నారు. నిన్న సుప్రీంకోర్టులో వాదోపవాదాలు విన్న సగటు పౌరుడికి న్యాయస్థానాల పట్ల మరింత గౌరవం పెరిగింది' అంటూ వ్యాఖ్యానించారు. సుప్రీంకోర్టు అధికారులను జైలుకు పంపినా తప్పు కాదు' అన్న వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందిస్తూ, ఇది ప్రభుత్వానికి పెద్ద నింద అని పేర్కొన్నారు. అలాగే ఆత్మాభిమానమున్న ఏ సీఎం అయినా ఇలాంటి పరిణామాల అనంతరం రాజీనామా చేస్తారు. కానీ, రేవంత్ రెడ్డికి ఆత్మాభిమానమే లేదు అంటూ విమర్శించారు. ఈ వివాదంలో పర్యావరణ ప్రేమికుల విజయం సాధించారని కేటీ-ఆర్ అన్నారు. ఈ భూముల యాజమాన్యంపై స్పష్టత వచ్చే వరకూ కట్టడాలు నిర్మించకూడదు, లీజుకు ఇవ్వకూడదు అని సెంట్రల్ కమిటీ- చెప్పింది. ఇది మేము గత వారం చెప్పిన మాటలే అని పేర్కొన్నారు. ఇది ఉద్దేశ్యపూర్వక విధ్వంసమని, స్వతంత్ర విచారణ సంస్థల ద్వారా దీనిపై విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. 'సీబీఐ, సీబీసీ లేదా సుప్రీంకోర్టు జడ్జీలతో విచారణ చేయించాలి. లేకుంటే మోడీ కూడా దీనిలో భాగం అనే అనుమానం ప్రజల్లో ఉత్పత్తి అవుతుంది అని హెచ్చరించారు. రోహిత్ వేముల ఘటన సమయంలో రాహుల్ గాంధీ హైదరాబాద్ వచ్చారని గుర్తు చేసిన కేటీ-ఆర్, ఇప్పుడు మాత్రం రాహుల్ గాంధీ మౌనంగా ఎందుకు ఉన్నారని ప్రశ్నించారు. 'ఎప్పుడు పిలిచినా వస్తానన్నవాడు ఇప్పుడు మొహం చాటేస్తున్నాడు అని విమర్శించారు. గత ఏప్రిల్‌లో ప్రధాని మోడీ తెలంగాణలో ఆర్ఆర్ టాక్స్ వసూలు చేస్తున్నారన్నారు. ఏడాది తర్వాత అదే మోడీ పర్యావరణం పాడవుతోంది అంటున్నారు. కేంద్ర ప్రభుత్వం దీనిపై స్పందించాలి. సెంట్రల్ కమిటీ చెరువుల గురించి స్పష్టంగా మాట్లాడిరది. చెరువుల్ని తాకట్టు- పెడతారా అని ప్రశ్నించింది. బీజేపీకి చెందిన ఆఇ÷ప కూడా దీనిపై ఉద్యమం చేసిందని అన్నారు. సుప్రీంకోర్టు ఇప్పటికే హెచ్చరికలు చేసింది. అయినప్పటికి అత్యుత్సాహం చూపే అధికారులపై చర్యలు తీసుకోవాలని చూస్తున్నాం. అవసరమైతే మళ్లీ సుప్రీంకోర్టు వెళతాం అని ఆయన తెలిపారు. ఫార్ములా - ఈ కేసులో నేనే విధాన పరమైన నిర్ణయం తీసుకున్నాను. అధికారులపై తప్పు తీయలేదని స్పష్టం చేశారు.

## వక్ఫ్ బోర్డుతో ఒవైసీ బ్రదర్స్‌కే లాభం

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్ ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** వక్ఫ్ బోర్డుతో ఒవైసీ బ్రదర్స్ అనుచరులకే లాభం అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. వక్ఫ్‌బోర్డును అడ్డం పెట్టుకొని దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. చట్టంలో కలెక్టర్‌కు అధికారాలు ఉంటాయని ఇందులో మహిళల భాగస్వామ్యం ఉందని వ్యాఖ్యానించారు. భూములు లాక్కుంటారని అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వక్ఫ్ భూములకు సంబంధించిన డాక్యుమెంట్స్ ఇకపై నాయకుల ఇళ్లలో కాదు, కంప్యూటర్‌లో ఉంటాయని తెలిపారు. వక్ఫ్ బోర్డుతో ఎంత మందికి లాభం చేశారో రాహుల్ గాంధీ, అసదుద్దీన్ ఒవైసీ చర్చకు సిద్ధమా అని కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. హైదరాబాద్‌లో 70 శాతం వక్ఫ్ భూములను కాంగ్రెస్, ఒక మతానికి చెందిన నేతలు కబ్జా చేశారని తీవ్ర ఆరోపణలు చేశారు. మసీదులు వేరు, వక్ఫ్ బోర్డు భూములు వేరు అని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. మరోవైపు వక్ఫ్ చట్ట సవరణపై సుప్రీంకోర్టులో ఇవాళ విచారణ జరిగింది. వక్ఫ్‌గా న్యాయస్థానాలు ప్రకటించిన ఆస్తులను ప్రస్తుతానికి వక్ఫ్ జాబితా నుంచి తొలగించకూడదని కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు సూచించింది. దీనిపై విచారణను వచ్చేనెల 5కు వాయిదా వేస్తూ.. అప్పటి వరకు యథాతథ పరిస్థితి కొనసాగించాలని ఆదేశించింది.

## న్యాయస్థానాలు రాష్ట్రపతిని నిర్దేశించలేవు

**న్యూఢిల్లీ ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** బిల్లులపై రాష్ట్రపతి 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు విధించిన గడువుపై ఉపరాష్ట్రపతి దన్ ఖడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. సుప్రీంకోర్టుకు సూపర్ పాలర్మెంట్ గా వ్యవహరించే అధికాం ఎవరిచ్చారని ప్రశ్నించారు. రాష్ట్రపతికి కోర్టు గడువు పెట్టడమేంటన్నారు. మన దేశం ఎటు వెళుతోందని ఉపరాష్ట్రపతి దన్ ఖడ్ అన్నారు. దేశంలో ఏం జరుగుతోంది..రాష్ట్రపతికి కోర్టు గడువు విధించడమేంటని ఆయన ప్రశ్నించారు. బిల్లుల విషయంలో రాష్ట్రపతికి గడువును నిర్ణయించడానికి సుప్రీంకోర్టు ఎవరని దన్ ఖడ్ అడిగారు. జడ్జిలు చట్టాలు రూపొందించి అమలు చేసే పరిస్థితి, సుప్రీంకోర్టు సురీపర్ పార్లమెంట్ గా వ్యవహరించే అధికారం మన రాజ్యాంగంలో లేదని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రపతికి ఏ ప్రాతిపదికను సూచనలు ఇచ్చారని ధన్ ఖడ్ అడిగారు. న్యాయవ్యవస్థ ఈ అతిక్రమణ ఎంత మాత్రం కరెక్ట్ కాదని అన్నారు. దీంతో పాటూ జస్టిస్ వర్మ ఇంట్లో పెద్ద మొత్తంలో నగదు పట్టుబడిన విషయం గురించి ఆయన ప్రశ్నించారు. ఇది జరిగి ఏడు రోజులు అవుతున్నా దీనిపై ఎవరూ ఎందుకు స్పందించడం లేదని ఉపరాష్ట్రపతి ప్రశ్నించారు. ఇలాంటి వాటిపై నిర్లక్ష్యం చట్ట పాలనను నిర్వచిస్తుందని ఆయన అన్నారు. ముందు ఇలాంటి వాటిపై దృష్టి పెట్టాలని...ఆ తరువాత రాష్ట్రపతికి గడువులు ఇవ్వొచ్చని తీవ్రంగా విమర్శించారు.

### బిల్లుల విషయంలో సుప్రీం సంచలన తీర్పు..

నాలుగు రోజుల క్రితం రాష్ట్రపతికి సంబంధించిన వ్యవహారాల్లో మొట్టమొదటిసారి సుప్రీంకోర్టు కలుగజేసుకుంది. రాష్ట్రపతికి గవన్నర్ పంపే బిల్లులపై అత్యున్నత న్యాయస్థానం సంచలన తీర్పును వెలువరించింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ అంశంలో గవర్నర్ తో పాటూ రాష్ట్రపతికీ గడువు విధించింది. గవర్నర్లు పంపిన బిల్లులపై రాష్ట్రపతి మూడు నెలల్లోగానే నిర్ణయం తీసుకోవాలని చెప్పింది. బిల్లులను రాష్ట్ర ప్రభుత్వానికి వెనక్కి పంపిస్తున్నట్లయితే అందుకు కారణాలనూ జత చేయాలని తెలిపింది. దాంతో పాటూ ఇకర మీదట ఇలాంటి సమస్యలు ఎప్పుడు వచ్చినా సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చని మరీ చెప్పింది. రాజ్యాంగ అధికరణం 142 ద్వారా అటువంటి సంపూర్ణ అధికారం సుప్రీంకోర్టుకు ఉందని జస్టిస్ జె.బి.పార్ధీవాలా, జస్టిస్ ఆర్.మహాదేవన్ ధర్మాసనం తేల్చి చెప్పింది.

## గ్రూప్-1 నియామకాలకు బ్రేక్

### పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఆదేశించిన హైకోర్ట్

**హైదరాబాద్ ఏప్రిల్ 17(నిఘా న్యూస్):** తెలంగాణ ఏర్పాటు అనంతరం తొలిసారి జరిగిన గ్రూప్-1 నియామక పక్రియకు బ్రేక్ పడిరది. గ్రూప్-1 నియామక పక్రియను ఆపాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కోర్టులో విచారణ పూర్తి అయ్యే వరకు ఎంపిక అయిన అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వొద్దని ఆదేశించింది. అయితే అభ్యర్థుల సర్టిఫికేట్ల వెరికేషన్ మాత్రం కొనసాగించవచ్చని హైకోర్టు తెలిపింది. కాగా, గ్రూప్ 1 పరీక్షల్లో అవకతవకలు జరిగినట్లు తెలంగాణ హైకోర్టులో దాదాపు 20 పిటిషన్లు దాఖలు అయ్యాయి. ఈ పిటిషన్లపై గురువారం హైకోర్టు విచారణ చేపట్టింది. కేసు విచారణ పూర్తి అయ్యే వరకు ఎంపి-కై-న అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వొద్దని టీ-జీపీఎస్సీని ఆదేశించింది. దీంతో గ్రూప్ 1కు ఎంపికైన అభ్యర్థుల్లో ఆందోళన నెలకొంది. ఇదిలావుంటే గ్రూప్ పరీక్షల్లో అవకతవకలు జరిగాయని బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆరోపించారు. దీనిపై సిబిఐ విచారణ జరగాలని డిమాండ్ చేశారు. ఒకే సెంటర్‌లో పరీక్షలు రాసిన వారంతా పాస్ కావడం, సెలెక్ట్ కావడంపై ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు.

## మోడీ తీరుపై మండిపడ్డ పిసిసి చీఫ్

మొదటి పేజీ తరువాయి...

పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం, ఈడీ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దేశ వ్యాప్తంగా బీజేపీ ఫాసిస్టు పాలన చేస్తోందని టీ-పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా ఆరోపించారు. రాహుల్ గాంధీకి పెరుగుతున్న ఇమేజ్ ఓర్వలేక మోదీ సర్కార్ అక్రమ కేసుల కుట్రలకు తెరలేపిందని విమర్శించారు. తెలంగాణ ప్రజలకు నిజాలు తెలియాలని ధర్నా చేస్తున్నామని అన్నారు. హైదరాబాద్‌లోని ఈడీ ఆఫీసు ఎదుట ఇటీ- కాంగ్రెస్ ఆధ్వర్యంలో అందుకే ధర్నా చేశామని అన్నారు. ఈ ధర్నాలో మహేష్ కుమార్ గౌడ్ పాల్గొని విలేడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ పేపర్ అయిన నేషనల్ హెరాల్డ్ పేపరుకి రూ.90 కోట్లు రుణం ఇస్తే మనీలాండరింగ్ జరిగినట్లు ఎలా అవుతుందని ప్రశ్నించారు. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. మనీలాండరింగ్ కేసు కక్ష్య సాధింపు చర్యలేనని చెప్పారు. నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించి ఎలాంటి లావాదేవీలు జరగలేదని స్పష్టం చేశారు. మోదీ హవా తగ్గుతున్న క్రమంలో రాహుల్ గాంధీ ఇమేజ్‌ను బద్నాం చేసేందుకు అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. గాంధీ కుటు-ంబం ఏనాడూ కేసులకు భయపడిరది లేదని అన్నారు. స్వాతంత్య ఉద్యమంలో పాల్గొన్నవారు బీజేపీ పార్టీలో ఒక్కరూ లేరని చెప్పారు. మోదీకి కనువిప్పు కలిగేలా దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ధర్నా చేస్తున్నారని తెలిపారు. రాహుల్ గాంధీ ఒక ఫైటర్ అని అభివర్ణించారు. దేశ ప్రజా గొంతుక రాహుల్ గాంధీ అని కొనియాడారు. రాహుల్ సంకల్పం ముందు ఈ కుట్రలు, అక్రమ కేసులు బలాదూర్ అని చెప్పారు. కుల గణనతో రాహుల్ గాంధీ మోదీకి రాజకీయ మరణ శాసనం రాశారని ఆరోపించారు. బీహార్ ఎన్నికల్లో ఓటమి భయంతోనే రాహుల్ గాంధీ , సోనియా గాంధీపై అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. ఎన్నికలు రాగానే ప్రతి పక్షాలపై ప్రభుత్వ దర్యాప్తు సంస్థలను వాడడం మోదీ - అమిత్ షాకి అలవాటుగా మారిందని విమర్శలు చేశారు. గుజరాత్‌లో ఏఐసీసీ సమావేశాలతో బీజేపీ నేతల్లో వణుకు మొదల్కొందని అన్నారు. దేశం కోసం గాంధీ కుటుంబం చేసిన త్యాగాలు అసమనమైనవని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఇదిలావుంటే సంగారెడ్డి పోస్టాఫీస్ వద్ద టీ-పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తదితరులు ధర్నా చేశారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్ గాంధీ పేర్లను ఈడీ ఛార్జ్ షీటులో చేర్చడాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన చేపట్టారు. ఈ ధర్నాలో సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి విలేడియాతో మాట్లాడారు. రాహుల్ గాంధీది క్షమించే గుణం మోదీ, అమిత్ షాలది కుట్ర గుణమని ఆరోపించారు. బీజేపీని అధికారంలోకి తెచ్చిన అద్వానీని ప్రధాన మంత్రిని ఎందుకు చేయలేదని అదే సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మన్మోహన్ సింగ్‌ను ప్రధాన మంత్రిని చేశారని గుర్తుచేశారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు మోదీ, అమిత్ షాలకు నక్కకు నాగలోకానికి ఉన్న తేడా ఉందని విమర్శించారు. స్వాతంత్య సమరాన్ని ఉ ధృతం చేసేందుకు, ప్రజలను ఉద్యమానికి సమాయత్తం చేసేందుకు పుట్టిన పేపరే నేషనల్ హెరాల్డ్ అని జగ్గారెడ్డి గుర్తుచేశారు. నేషనల్ హెరాల్డ్ పెట్టినప్పుడు మోదీ, అమిత్ షాలు పుట్టనేలేదన్నారు.

## గోవుల మృతిపై తిరుపతిలో ఉద్రిక్తత

**తిరుపతి ఏప్రిల్ 17(నిఘా న్యూస్):** టీటీడీ గోశాల వ్యవహారంపై వైసీపీ రాజకీయ రచ్చకు దిగింది. పార్టీ మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి గోశాలను సందర్శించేందుకు పోలీసులు అనుమతించారు. పెద్ద ఎత్తున కార్యకర్తలతో హడావుడి చేయకుండా గోశాలకు వెళ్లాలని పోలీసులు భమనకు సూచించారు. ఆయన మాత్రం తనను పోలీసులు ఇంటి నుంచి బయటకు వెళ్లకుండా అడ్డుకున్నారంటూ ఆరోపిస్తున్నారు. టీడీపీ నేతల ఛాలెంజీపై తాను స్పందించానని, తనను రమ్మని వాళ్లే నిర్బంధించడం ఎంత వరకు న్యాయమని భూమన కరుణాకర్ రెడ్డి ప్రశ్నించారు. టీడీపీ నేతలు గోశాల వద్ద ఉన్నప్పుడే నన్ను అనుమతించాలని అన్నారు. తాను ఒక్కడినే రావడానికి సిద్ధమని, టీడీపీ నేతలు వెళ్లిపోయాక అనుమతిస్తే ఏం ఉపయోగమని అన్నారు. పోలీసుల బలగాలతో నిర్బంధించడం దారుణమన్నారు. కాగా అంతకుముందు పద్మావతి పురంలో భూమన కరుణాకరరెడ్డి నివాసం వద్ద ఉద్రిక్తత నెలకొంది. ఈ క్రమంలో పోలీసులు భారీగా మోహరించారు. గోశాలకు వెళ్లేందుకు భూమన కరుణాకరరెడ్డి, ఎంపీ గురుమూర్తి, మాజీ డిప్యూటి సీఎం నారాయణ స్వామి సిద్ధమయ్యారు. దీంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వారు రోడ్డుపై పడుకుని పోలీసులు తీరుపై నిరసన తెలిపారు.గోశాలల్లో మూగ జీవాల మృతిపై రాజకీయ రగడ జరుగుతోంది. వైసీపీ, కూటమి నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. తిరుమల తిరుపతి దేవస్థానం గోశాలకు గుంపులుగా రావద్దని వైసీపీ నేతలకు తిరుపతి పోలీసుల సూచించారు. గోశాలలో గోవుల మృతికి సంబంధించి కూటమి ప్రజా ప్రతినిధులు.. తిరుపతి మాజీ ఎమ్మెల్యే సవాళ్లపై పోలీసు శాఖ గురువారం ఈ ప్రకటన విడుదల చేసింది. కార్యకర్తలతో కాకుండా గన్ మెన్‌లతో గోశాలను సందర్శించి, విలేడియాతో మాట్లాడి శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా వెళ్లిపోవాలని భూమన కరుణాకరరెడ్డికి పోలీసులు సూచించారు. శాంతి ర్యాలీ పేరుతో వందలాది కార్యకర్తలతో కాకుండా గన్ మెన్ లతో గోశాలను సందర్శించి విలేడియాతో మాట్లాడవచ్చని కూటమి ఎమ్మెల్యేలు, నాయకులను పోలీసులు కోరారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. అయితే అర్ధరాత్రి నుంచే తనను, తమ నేతలను హౌస్ అరెస్టు చేశారని మాజీ ఛైర్మన్, వైసీపీ మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి తెలిపారు. యాబ్బై మందికి పైగా పోలీసులు తన ఇంటిని చుట్టుముట్టారని, తిరుపతి ఎస్వీ గోశాలలోని నిజాలు నిగ్గుతేల్చాలని బయలుదేరితే పోలీసులతో అడ్డుకున్నారని మండిపడ్డారు. ఎస్పీతో కూడా ప్రభుత్వం అబద్ధం చెప్పిందని భూమన పేర్కొన్నారు. తమని గోశాల వద్దకు పంపలేదని, అందుకే రోడ్డుపై బైఠాయించామని భూమన చెప్పారు. ఎస్వీ గోశాలపై కూటమి నేతలు, భూమన పరస్పర సవాళ్లతో తిరుపతిలో రాజకీయం వేడెక్కింది. గోశాల రావాలని సవాల్ విసిరిన వెంటనే నేను



సిద్ధం అంటూ చాలెంజ్ స్వీకరించాను. నాతో సహా మా నేతలందరినీ హౌస్ అరెస్టు చేశారు. యాబ్బై మందికి పైగా పోలీసులు నా ఇంటిని చుట్టుముట్టారు. నిజాలు నిగ్గుతేల్చాలని బయలుదేరితే పోలీసులతో అడ్డుకున్నారు. మమ్మల్ని వెళ్ళకుండా అడుగుఅడగునా అడ్డుకున్నారు. నాకు ఫోన్ చేసి గోశాలకు రావాలని ఎమ్మెల్యేలు కోరారు, వస్తానని వారికీ చెప్పాను. నాకు సవాల్ విసిరిన పల్లా శ్రీనివాస్ రాకుండా తోకముడిచారని అన్నారు.గురువారం ఉదయం గోశాల వద్దకు కూటమి ఎమ్మెల్యేలు పులివర్తి నాని, బొజ్జల సుధీర్‌రెడ్డి, కలికిరి మురళీ మోహన్, ఆరణి శ్రీనివాసులతో పాటు బోర్డు సభ్యుడు భాను ప్రకాశ్ రెడ్డి తదితరులు వెళ్లారు. అక్కడి నుంచే భూమన కరుణాకర్ రెడ్డికి వారు ఫోన్ చేశారు. అసత్య ఆరోపణలు చేయడం కాదని, క్షేత్రస్థాయికి రావాలని కోరారు. పోలీసులు సూచనల మేరకు ఐదుగురితో రావాలని భూమనను కోరారు. గోశాలకు వస్తానని భూమన వారికి తెలిపారు. ఈ నేపథ్యంలో గోశాల వద్ద భారీగా పోలీసులు మోహరించారు.



రానున్న వర్షాకాలాన్ని పురస్కరించుకొని రోడ్లపై, బస్తీలు, కాలనీలలో వరద నీరు నిలవకుండా అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అంబర్ పేట కార్పొరేటర్ ఇ.విజయకుమార్ గౌడ్ అన్నారు. బుధవారం డివిజన్ గ్రీన్ ల్యాండ్ హోటల్, ప్రేమ్ నగర్ తదితర బస్తీలలో చేపడుతున్న వరదనీటి కాలువ అభివృద్ధి పనులను కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది కలక్కుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కాంట్రాక్టర్ కు, అధికారులకు సూచించారు.

*-అంబర్ పేట, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):*

## పేదలకు వరంగా ముఖ్యమంత్రి సహాయ నిధి



**ఉప్పల్, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ కూడా సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జి.సౌజన్య రూ.32 వేలు,శ్రీలక్ష్మి రూ.24, వేలు వీరయ్య రూ.45,వేలు, ఎస్.కె.మదర్ భాష రూ.60 వేలు చొప్పున మంజూరైన చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు బజాజ్ జగన్నాథ్ గౌడ్, ఆకిటి ఆగంరెడ్డి, తుమ్మల దేవి రెడ్డి, వల్లపు శ్రీకాంత్ యాదవ్, బకరం అరుణ్, ఢిల్లీ రాజశేఖర్ రెడ్డి, సత్యనారాయణ ముదిరాజ్, నక్క మల్లి గౌడ్,కుమార్, ప్రశాంత్, రంగుల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పీఠికను చదివించి ప్రతిజ్ఞ చేయించిన బిజెపి



**కాచిగూడ, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాల సందర్భంగా గురువారం కాచిగూడ డివిజన్ చెప్పల్ బజార్ లోని సెంట్ మేరీ స్కూల్ లో భారత రాజ్యాంగ పీఠిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు కన్నె రమేష్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని భారత రాజ్యాంగ పీఠికను చదివించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంబర్ పేట అసెంబ్లీ బిజెపి కన్వీనర్ శ్యామ్ రాజ్, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి ఉత్సవాల కో కన్వీనర్ వర్కాల శ్రీకాంత్, కాచిగూడ డివిజన్ బిజెపి అధ్యక్షులు బల్ వీర్ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బిజెపి ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి శీరసాగర్, సుభాష్ పటేల్, కృష్ణ కుమార్, నర్సింగ్ రావు, అరవింద్, భీమ్, రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉప్పల్ లో అర్ధరాత్రి దొంగల సంచారం

### సీసీ ఫుటేజీ లలో రికార్డు అయిన దృశ్యాలు



**ఉప్పల్, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** ఉప్పల్లోని పలు కాలనీలలో దొంగలు అర్ధరాత్రి తిరుగుతున్నారు. ఉప్పల్ మండే మార్కెట్, రాఘవేంద్ర కాలనీ, అన్నపూర్ణ కాలనీ, కళ్యాణ్ పురి కాలనీల్లోని ఇండ్లల్లో చోరీకి యత్నించారు. ఎలాంటి సొత్తు దొరకకలేదు. ఉదయాన్నే విషయం గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఆయా కాలనీవాసులు సి సి ఫుటేజీల్లో రికార్డ్ అయిన దృశ్యాలను ఉప్పల్ పోలీసులకు అందజేశారు. ఆయా కాలనీవాసులు సీసీ ఫుటేజీలను చూసి ఉలిక్కిపడ్డారు. దొంగల సంచారం సీసీ ఫుటేజ్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆయా కాలనీలో రాత్రిపూట పెట్రోలింగ్ పెంచాలని కాలనీలో ప్రజలు ఉప్పల్ పోలీసులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆయా కాలనీలో పెట్రోలింగ్ వ్యవస్థను మరింత ఉమ్మరం చేస్తామని ఉప్పల్ సీఐ ఎన్.ఎలక్షన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన విజ్ఞప్తి చేశారు. కొత్త వ్యక్తులు ఎవరైనా సంచరించినట్లయితే పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని కోరారు.

## కూతురు వివాహనికి కేటీఆర్ ను ఆహ్వానించిన ఎమ్మెల్యే



**ఉప్పల్, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** ఈ నెల 20వ తేదీన తన కూతురు వివాహనికి రావాల్సిందిగా బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల కేటీర్ ను గురువారం బంజారా హిల్స్ లోని నంది నగర్ లోని వారి నివాసంలో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆహ్వాన పత్రిక ను అందజేశారు.

# బిజెపిని తన్ని తరిమేసే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి

### రాజకీయంగా ఎదుర్కొనే శక్తి లేక దొంగ కేసులు

### బీజెపిపై కాంగ్రెస్ నాయకుల మండిపాటు



**పెబ్బేరు, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను ఈడీ ఛార్జ్‌షీట్‌లో చేర్చడాన్ని నిరసిస్తూ గురువారం పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వానికి,ఈడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు కారుపాకుల వెంకట్రాములు మాట్లాడుతూ రాహుల్ గాంధీని రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము, ధైర్యం లేక కేంద్ర దర్యాప్తు సంస్థలతో ప్రధాని నరేంద్ర మోడీ దొంగ కేసులు పెట్టిస్తున్నాడని ఆరోపించారు. తమ నాయకులపై కుట్రలు చేస్తున్న నరేంద్ర మోడీ, అమిత్ షా, లు పెద్ద కేడీలు అంటూ మండిపడ్డారు. సెంటు భూమి,సొంత ఇల్లు కూడా లేని రాహుల్,సోనియాలపై కుట్రలు చేస్తే దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ వాదుల ఏకమవుతారు అంటూ హెచ్చరించారు. 2029లో కేంద్రంలోని బీజేపీ సర్కార్‌ను తన్ని తరిమేసే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని అన్నారు.దేశ ప్రతిపక్ష నాయకుడిని రాజకీయాల నుంచి టర్మినేట్ చేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. దేశంలో జరుగుతోన్న అక్రమాలను ప్రజాస్వామ్యవాదులు ప్రశ్నిస్తే, వారిపై ఈడీ, ఐటీ దాడులు చేయిస్తున్న మోడీని పాతాళంలోకి తొక్కేస్తామని పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. కార్యక్రమంలో మాజీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు గంధం రాజశేఖర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మోతే రాములు,మాజీ కౌన్సిలర్ ఎల్ల స్వామి,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బాలచందర్,పట్టణ కిసాన్ సెల్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, తోకల సత్యనారాయణ,రణధీర్ రెడ్డి,యాపర్ల రామిరెడ్డి,బూరమోని రాములు యాదవ్,రంగాపురం బాపనపల్లి రమేష్, లక్ష్మణ్ నాయుడు,భాను ప్రకాశ్ రెడ్డి, గుమ్మడం రాంరెడ్డి,దయాకర్ రెడ్డి, ఎండి.షకిల్,జైపాల్ రెడ్డి, ఆశన్న, కాటమోని వెంకటయ్య గౌడ్, గుమ్మడం రాఘవేందర్, పెంచికలపాడు జనార్ధన్,నరసింహ,రమేష్,బీచుపల్లి గౌడ్, జాంగిర్, శివసాయి, సర్వేస్, సునీల్, వినయ్, యువజన కాంగ్రెస్ నాయకులు సాయి రెడ్డి, భాను తదితరులు పాల్గొన్నారు.

# సోనియా రాహుల్ పై ఈడీ కేసులను ఎత్తి వేయాలి

### ఉప్పల్ నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు




**ఉప్పల్, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ నేతలు సోనియా, రాహుల్ గాంధీలపై ఈడీ తప్పుడు కేసు నమోదు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి ఆరోపించారు. మోదీ ప్రభుత్వం చట్టం అతిక్రమించి కాంగ్రెస్ నేతలపై తప్పుడు కేసులు పెట్టి, రాజకీయ దృష్టికోణంలో వారిని లక్ష్యంగా చేసుకున్నారని విమర్శించారు.కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలపై అక్రమంగా ఈడి కేసులు నమోదు చేయడాన్ని ఖండిస్తూ టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు గురువారం హైదరాబాద్ లోని ఈడి కార్యాలయాన్ని ముట్టడించారు. ఉప్పల్ నియోజకవర్గం నుంచి పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ముట్టడికి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. నేషనల్ హెరాల్డ్ కేసులో రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తప్పుడు కేసు నమోదు చేశారని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి ఆరోపించారు. తమ పార్టీకి చెందిన పత్రికలో తాము పెట్టుబడులు పెడితే మనీలాండరింగ్ ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్ల అమలు, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదంతో కాంగ్రెస్, రాహుల్ గాంధీకి వచ్చిన ప్రజాదరణ చూసి తట్టుకోలేకే ఈడీ చార్జిషీట్‌లో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్ పేర్లను మోదీ ప్రభుత్వం నమోదు చేయించి డైవర్షన్ పాలిట్రిక్స్‌కు పాల్పడుతోందని విమర్శించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్ గాంధీల పేర్లను ఈడీ చార్జిషీట్‌లో నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంతో అన్ని వివాదాలు పరిష్కారం

### త్వరలోనే ప్రతి ఒక్కరికి భూదార్ కార్డు

### వనపర్తి శాసన సభ్యులు మేఘారెడ్డి



**పెబ్బేరు, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు ఏ విధంగా అయితే ఉంటుందో, అదే మాదిరిగా భూ భారతి 2025 చట్టం ద్వారా రాష్ట్రంలోని ప్రతి భూకమతానికి భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు.గురువారం ఖిల్లా గణపురం, పెద్దమందడి మండల కేంద్రంలోని రైతు వేదికలో 'భూ భారతి' భూమి హక్కుల రికార్డు - 2025 చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి,కలెక్టర్ ఆదర్శ్ సురభి,డిసిసిబి ఛైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు భూభారతి చట్టంలోని ముఖ్యంశాలను రైతులకు వివరించారు.ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు ఏ విధంగా అయితే ఉంటుందో, అదే మాదిరిగా భూ భారతి 2025 చట్టం ద్వారా రాష్ట్రంలోని ప్రతి భూకమతానికి భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. రాష్ట్రంలోని రైతులు, మేధావులు, నాయకులు సహ అందరి సలహాలు, సూచనలతోనే ప్రభుత్వం భూ భారతి చట్టం - 2025 ను రూపొందించి అమలులోకి తెచ్చిందని చెప్పారు. గతంలో అమల్లో ఉన్న ధరణి కారణంగా రైతులకు అనేక సమస్యలు ఎదురయ్యాయని, ఇప్పుడు ప్రజా ప్రభుత్వం తెచ్చిన భూభారతి చట్టంతో అన్ని వివాదాలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చారని చెప్పారు.చట్టంలో ఉన్న నియమాలను అమలు చేయడంలో రెవెన్యూ అధికారులది కీలక పాత్ర అని, కాబట్టి వారు ఈ చట్టాన్ని అమలు చేయడంలో వారికి ప్రజలు కూడా సహకరించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు ఏ విధంగా ఉంటుందో, అదేవిధంగా ఈ భూ భారతి చట్టం ద్వారా ప్రతి ఒక్క భూమికి భుదార్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. సమావేశంలో ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలి

### సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి




**వైరా, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** వైరా మున్సిపాలిటీలో ఇండ్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు. సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ సమావేశం పార్టీ కార్యాలయం బోడేపూడి భవనంలో బొంతు సమత అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీలో నివాస గృహాలు లేక పేద ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఒకే గదిలో నాలుగు, ఐదు కుటుంబాలు నివాసం ఉంటున్న పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పన్నులను పెంచడానికి మున్సిపాలిటీ ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నదని, పేద ప్రజలకు ఉపాధి, మౌలిక వసతులు కల్పించకుండా గతి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించి పేద కుటుంబ సంక్షేమాన్ని పట్టించుకోకుండా గాలికి వదిలేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వేంటనే పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, హరి వేంకటేశ్వరరావు, గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్ రావు, అనుమోలు రామారావు, కొంగర సుధాకర్, సంక్రాంతి నర్సయ్య, షేక్ నాగుల్ పాషా, గుమ్మా నరసింహారావు, తోట కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించండి: బన్నాల




**చిలుకానగర్, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ గీత ముదిరాజ్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ను తన కార్యాలయంలో గురువారం కలిసి చిల్కానగర్ డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించాల్సిందిగా వినతిపత్రం అందజేశారు. డివిజన్లోని చిల్కానగర్ యాదగిరి రేషన్ షాప్ వీధిలో స్టాం వాటర్ డ్రైన్స్, సిసి రోడ్ల కోసం చిల్కానగర్ మరల మైసమ్మ ఆలయం, మర్రిచెట్టు, బొడ్రాయి ప్రాంతంలో స్టాం వాటర్ డ్రైన్, సిసి రోడ్ల కోసం సాయిరాం నగర్ కాలనీలో, శ్రీనగర్ కాలనీ, ధర్మపురి కాలనీ, రాఘవేందర్ నగర్ కాలనీలో స్టాం వాటర్ డ్రైన్, సిసి రోడ్లు, బీరప్ప గడ్డ లక్ష్మీ నరసింహ టెంపుల్ ఆలయం, లైబ్రరీ ఎదురుగా, రామాలయం వీధిలో పలు స్టాం వాటర్ డ్రైన్ ల కు, సిసి రోడ్ల కు వెంటనే నిధులు కేటాయించాలని కోరడం జరిగింది. మున్సిపల్ కార్యాలయం వెనకాల మున్సిపల్ మైదానం, విషాతాత్ ఎన్క్లేవ్, హైకోర్టు కాలనీ, అజ్మత్ నగర్, ఆదర్శనగర్ గ్రౌండ్, చిల్కానగర్ గుట్ట పైన, బీరప్ప గడ్డ ప్రాంతంలో ఓపెన్ జిమ్‌లు ఏర్పాటుకు నిధులు కేటాయించాల్సిందిగా కోరడం జరిగింది. జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ అభివృద్ధి పనులకు వీలైనంత త్వరలో నిధులు కేటాయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## కెజీబివి బాలికలతో మధ్యాహ్న భోజనం చేసిన కలెక్టర్



**మనోహరాబాద్, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కుచారం గ్రామంలోని ప్రభుత్వ కస్తూరిభా బాలికల పాఠశాలను మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సందర్శించారు. పాఠశాలలో కలియ తిరిగి తనిఖీలు నిర్వహించారు. బాలికల కోసం వండిన వంటకాలను పరిశీలించారు. వంట గది, వంట సరుకులను, తరగతి గది, బాత్ రూమ్ లను పరిశీలించారు. తను స్వయంగా బాలికలతో కలసి సహ పంక్తి భోజనం చేసారు.

## అల్మాస్ గూడలో రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ యాత్ర



**బాలాపూర్, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ ర్యాలీ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకు పాల్గొన్నారు. రాజ్యాంగ రక్షణకై కాంగ్రెస్ పార్టీ యాత్ర చేపట్టిందని పిసిసి కార్యదర్శి ఎల్మేటి అమరేందర్ రెడ్డి అన్నారు. బడంగ్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని అల్మాస్గూడలో కాంగ్రెస్ అధ్యక్షులు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ యాత్రలో మాజీ మేయర్, పిసిసి కార్యదర్శి చిగిరింత పారిజాతతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ ఈ యాత్రలో కాంగ్రెస్ శ్రేణులు ప్రజల్లో జోష్ నింపుతుందని అన్నారు. ఆదర్శ సమానత అనే భావనతో ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని పథకాల అమలులో ఉన్న లోపాలను గుర్తించి పరిష్కారం మార్గాలను సూచించారు. విశేష స్పందన లభించిన ఈ కార్యక్రమంలో నవారు మల్లారెడ్డి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయాన్ని తనిఖీ చేసిన జెడ్పి సీఈవో



**తూప్రాన్, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించి తనిఖీ నిర్వహించిన జెడ్పి సీఈఓ ఎల్లయ్య తూప్రాన్ ఎంపీడీవో కార్యాలయము నందు రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పూర్తి వివరాలను పరిశీలించారు, వేసవి కాల యాక్షన్ ప్లాన్, ఎంజీఎన్ ఆర్ఇజిఎస్ సోషల్ ఆడిట్ యాక్టివిటీని కార్యాలయము రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం అధికారులతో చాలా బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈసమావేశంలో ఎంపిడిఓ. శేషాద్రి, ఎంపిఓ సతీష్, ఏపిఓ సంతోష్, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## మల్లాపూర్ లో మోడీ దిష్టి బొమ్మ దహనం



**మల్లాపూర్, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** ఈ డి కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లపై చార్జి సీట్ ఫైల్ చేయడాన్ని నిరసిస్తూ గురువారం మల్లాపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుపుల జయంత్ గౌడ్ ఆధ్వర్యంలో మల్లాపూర్ ఎలిఫెంట్ బ్రిడ్జి వద్ద భారీ ధర్నా నిర్వహించి మోడీ దిష్టి బొమ్మ ను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి మోడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## మిత్రుని కుటుంబానికి సాయం



**అనంతగిరి, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** మండల పరిధిలోని త్రిపుర వరం గ్రామానికి చెందిన సుంకర వెంకటేశ్వర్లు కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న 1993-1994 పదో తరగతి బ్యాచ్ కి చెందిన మిత్రులు అతని కుటుంబానికి 23 వేల రూపాయల సుంకర వెంకటేశ్వర్ల భార్య సుంకర సౌజన్య కి ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఇలాంటి మంచి మనసున్న మిత్రులు కలిగి ఉండటం ఎంతో గొప్పవరం అని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ ఏడుకొండలు రాఘవరెడ్డి వీరయ్య మౌలాలి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మొగరాల మాజీ సర్పంచ్ రేచర్ల మృతి

### నివాళులు అర్పించిన ఎమ్మెల్యే తనయుడు పులివర్తి వినీల్



**చంద్రగిరి, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం మొగరాల పంచాయతీ తూర్పుపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రేచర్ల సుధాకర్ నాయుడు గురువారం మృతి చెందాడు. స్థానిక నాయకుల ద్వారా మృతి చెందిన విషయం ఎమ్మెల్యే పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ తెలుసుకున్నాడు. స్థానిక నాయకులతో కలసి రేచర్ల సుధాకర్ నాయుడు పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళిత రత్న యాదగిరికి ఘన సన్మానం



**నాచారం, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** దళిత జన సమితి రాష్ట్ర వ్యవస్థాపకులు దళిత రత్న అవార్డు గ్రహీతలు అయినా బొజ్జ యాదగిరికి బి.సి దళిత సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సన్మాన సభ ఏర్పాటు చేశారు. పూలమాల వేసి శాలువాతో సత్కరించి సన్మానం చేశారు. ముఖ్య అతిథులుగా బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు సాయి జెన్ శేఖర్, దళిత సంఘర్షణ సమితి జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ, జేఏసీ నాయకులు కరాటే శ్రీరామ్, రాజాబాబు, ఎమ్మార్పీఎస్ అంజి మాదిగ, హాజరయ్యారు సాయి జెన్ శేఖర్ మాట్లాడుతూ దళిత జన సమితి వ్యవస్థాపకులు బొజ్జ యాదగిరి దళిత రత్న అవార్డు రావడం సంతోషకరమైన విషయం అని నిత్యం ప్రజల మధ్య ఉంటాడని ప్రశంసించారు. బొజ్జ యాదగిరి మాట్లాడుతూ తనపై ప్రేమ అభిమానం చూపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నల్ల బాబు, కుంటి రమేష్, శ్రీనివాస్, మిట్టల్ యాదవ్, రాజేష్, రాకేష్, సంపత్, రాంబాబు, దేవులపల్లి యాదగిరి, వెంకటేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్ రద్దు కోరుతూ మే 20న సమ్మె




**విశాఖపట్నం, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** లేబర్ కోడ్స్ ను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ అఖిలపక్ష కేంద్ర కార్మిక సంఘాలు మే 20న జాతీయ సమ్మెకు పిలుపునిచ్చాయి. సమ్మెను జయప్రదం చేయడం కోసం గురువారం విశాఖపట్నం జగదాంబ సెంటర్లో గల సీఐటీయూ ఆఫీస్ నందు అఖిలపక్ష కార్మిక సంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు కుమార్ బి. నాగభూషణం,రెహమాన్ కనకారావు, దేవా,రామకృష్ణ రాజు, అనిల్ కుమార్ మాట్లాడారు.

# నష్ట పోయిన రైతులను ఆదుకోవాలి

### మంత్రి పొంగులేటికి వినతి పత్రం అందజేసిన సిపిఎం నాయకులు



**మద్దూర్, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** అకాల వర్షాలకు, బోరు బావులు అట్టడుగుపోయి, పంటలు నేలపాలై నష్టపోయిన రైతులను ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి సిపిఎం లీడర్స్ వినతిపత్రం అందజేశారు. మండల పరిధి లోని ఖాజీపూర్ గ్రామానికి భూ భారతి ప్రారంబానికి వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సీపీఎం మండల బృందం కోరారు. ఇటీవల కాలంలో వడగళ్ల వానకు, నందిపాడ్, పల్లెర్ల, లక్కాయపల్లి తదితర గ్రామాల్లో అకాల వర్షం వాడగాళ్ళు పడి చేతికి వచ్చిన వరి పంటలు నేలపాలు కావడంతో రైతులు తీవ్ర స్థాయిలో నష్టపోయారని వినతిలో పేర్కొన్నారు. అలాగే బుగర్బ జలాలు ఇంకి పోయి వేసిన పంటలు ఎండిపోయి రైతులు పెట్టిన పెట్టుబడి కూడ చేతి రావడం లేదని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మొహ్మద్ అలీ, డివైఎఫ్ఐ జిల్లా ఉపద్యక్షులు భారత్ కుమార్, భీమప్ప, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.




**సోనియా గాంధీ,రాహుల్ గాంధీలకు వ్యతిరేకంగా కుట్రపూరితంగా చార్జిషీట్ రూపొందించబడినందుకు నిరసిస్తూ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఈడీ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమంలో అగ్రనాయకులతో కలిసి పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యెల్మేటి అమరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు.**

*–బాలాపూర్, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):*

# వివాదాలకు చోటు ఇవ్వని భూభారతి

### అవగాహన సదస్సులో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**తూప్రాన్, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మక కార్యక్రమం, భూభారతి చట్టం-2025, అవగాహన సదస్సు, గురువారం మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం రైతువేదిక వద్ద తూప్రాన్ లింగారెడ్డి గార్డెన్ లో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం, రెవిన్యూ అవగాహన సదస్సులో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, తూప్రాన్ ఆర్టీవో జయచంద్ర రెడ్డి, తాసిల్దార్ లు చంద్రశేఖర్ రెడ్డి, విజయలక్ష్మి, ఎండిఓ కృష్ణమూర్తి, శేషాద్రి ఈ. పంచాయతీరాజ్ నరసింహులు, పిఎసిఎస్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. భూ భారతి, రెవిన్యూ అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సదస్సుకు హాజరైన రైతులకు, భూ భారతి చట్టం విధి విధానాలపై తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి రైతులకు భూ లబ్ధిదారులకు సుదీర్ఘంగా వివరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి నూతన చట్టం భూ వివాదాల పరిష్కారానికి 'భూ భారతి' దోహదం చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం భూ వివాదాల పరిష్కారానికి ఎంతగానో దోహద పడుతుందని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం రైతు వేదిక వద్ద తూప్రాన్ భూభారతి నూతన చట్టంపై రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులలో కలెక్టర్ పాల్గొని, భూభారతి చట్టంపై, అందులోని అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించారు. ఎలాంటి వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం ఆనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని తెచ్చిందని వివరించారు. భూ సమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించే భూభారతి చట్టంపై అవగాహనను ఏర్పర్చు కోవాలని, దీనిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని రైతులకు హితవు పలికారు. అనంతరం భూ లబ్ధిదారుల సమస్యలపై సమాధానాల ద్వారా నివృత్తి చేశారు. ఈ సదస్సులలో డిప్యూటీ తాసిల్దార్ లు ప్రభుదాస్, నాగరాజు, రెవెన్యూ అధికారులు, వ్యవసాయ అధికారులు, నాయకులు సుధాకర్ రెడ్డి,విఠల్ రెడ్డి, రేకుల కృష్ణ గౌడ్, పెంటా గౌడ్, మాధవరెడ్డి, పూల అర్జున్, మామిళ్ళ కృష్ణ, పల్లేర్ల రవీంద్ర గుప్తా వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

# అనారోగ్య లక్షణాలను నిర్లక్ష్యం చేయొద్దు

### క్యాన్సర్ వ్యాధి వైద్య నిపుణులు డా.శ్రీకాంత్



**తాండూరు, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** శరీరంలో కనిపించే అనారోగ్య లక్షణాలను నిర్లక్ష్యం చేయొద్దని క్యాన్సర్ వ్యాధి వైద్య నిపుణులు డాక్టర్ శ్రీకాంత్, తాండూరు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎం. జయప్రసాద్ వెల్లడించారు. తాండూరు పట్టణ కేంద్రంలోని ఎస్.వి.ఆర్.ఫంక్షన్ హాల్ లో ఐ.ఎం.ఎ తో పాటు యువ జాగృతి ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధిని అనుసరించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ యశోద ఆసుపత్రి ప్రముఖ క్యాన్సర్ వ్యాధి వైద్య నిపుణులు డాక్టర్ శ్రీకాంత్ హాజరై మాట్లాడుతూ ఆధునిక యుగంలో జీవన శైలిలో మార్పుల వలన ప్రజలు అనారోగ్య సమస్యలకు గురి అవుతున్నారని తెలిపారు. అందులో క్యాన్సర్ వ్యాధి ఒకటని స్పష్టంగా వివరించారు. పొగాకు పదార్థాలు వాడడం మూలాన, కల్తీ నూనెలు, కల్తీ ఆహారం, తదితర కారణాలు తెలిపారు. దురలవాట్లు ఉన్నవారు మానుకొని, ఆరోగ్యంగా ఉండడానికి కృషి చేయాలని కోరారు. క్యాన్సర్ అనారోగ్య లక్షణాలు కల్పించిన వెంటనే సంబంధిత డాక్టర్లను సంప్రదిస్తే ప్రాథమిక వైద్యంతో వ్యాధిని నయం చేయడానికి కృషి చేస్తామని ప్రజలకు భరోసా కల్పించాలి. తాండూరు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎం.జయప్రసాద్ మాట్లాడుతూ పోషక విలువలు కలిగిన ఆహారం సమయానుసారంగా సమతుల్యంగా తీసుకోవాలని కోరారు. ఆరోగ్య నియమావళి పాటించి ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. తాండూరు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్. ఎం.జయప్రసాద్ ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన సదస్సునిర్వహించినందుకు నియోజకవర్గ ప్రజలు డాక్టర్.ఎం.జయప్రసాద్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సోమశేఖర్, యువ జాగృతి అధ్యక్షులు పర్యాద రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు కేటాయించిన డబుల్ ఇండ్లకు ప్రొసీడింగ్ కాపీలు ఇవ్వాలి

### అఖిల భారత మహాత్మ జ్యోతిరావు పూలే సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు కేడల ప్రసాద్



**వరంగల్, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** వరంగల్ జిల్లా వరంగల్ మండలం పోచమ్మ మైదాన్ జంక్షన్ లో వరంగల్ తూర్పు జర్నలిస్టుల నాలుగో రోజు దీక్షకు మద్దతు తెలిపి మాట్లాడుతున్న డాక్టర్ కేడల ప్రసాద్ పటేల్ వివిధ ప్రజా సంఘాల నాయకులు జర్నలిస్టులకు మద్దతు తెలిపిన అనంతరం ప్రసాద్ మాట్లాడుతూ గత ప్రభుత్వం రెండు వేల ఇరువై లో దేశాయిపేట లక్ష్మి మెగా టౌన్ షిప్ లో నిరుపేద వరంగల్ తూర్పు జర్నలిస్ట్ లకు రెండు వందల డబుల్ బెడ్ రూమ్ లను కేటాయించడం జరిగింది. అప్పటి గ్రామ సభలో మంత్రులు వేదిక పై ఆరుగురికి మాత్రమే ప్రొసీడింగ్ కాపీలు ఇచ్చి మిగిలిన వారికి స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందని ఆ తర్వాత ప్రభుత్వం మారడంతో ఇప్పటి వరకూ ఎవ్వరికీ ఇవ్వకుండా తాత్సారం చేస్తూ గత ప్రభుత్వం చేసిన తప్పులను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా చేస్తూ ఉన్నదని అన్నారు. ఇప్పటికయినా స్థానిక శాసన సభ్యులు మంత్రి అయిన కొండా సురేఖ, ఇంచార్జి మంత్రి, కలెక్టర్ తదితర సంబంధిత అధికారులు స్పందించి నిరుపేద జర్నలిస్టులకు కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ లకు ప్రొసీడింగ్ కాపీలు అందివ్వాలని ప్రసాద్ డిమాండ్ చేశారు. గత నాలుగు సంవత్సరాల క్రితమే ఆ డబుల్ బెడ్ రూమ్ లు ఉన్న కాలనీ కి జర్నలిస్టు కాలనీ గా నామ కరణం చేయడం జరిగిందని అన్నారు. వీరికి మద్దతు తెలిపిన వారిలో దళిత బహుజన ఫ్రంట్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మదాసు సురేష్ న్యూ డెమోక్రసీ నేత రాచర్ల బాలరాజు మానవ హక్కుల నేత గంగుల దయాకర్ తెలంగాణ ఉద్యమ కారులు కొమురయ్య, బహుజన లెఫ్ట్ ఫ్రంట్ నాయకులు ఐతం నగేష్ ఎం సిపిఐ నాయకులు సుంచు జగదీశ్వర్ సామాజిక వేత్త పెరుమాండ్ల లక్ష్మణ్ మైనార్టీ నాయకులు ఫకృద్దిన్ ఎలగందుల నవీన్ సామాజిక వేత్త మెరుగు సాంబన్న గజ్జెల చంద్రన్న ఎనబోతుల లక్ష్మణ్ పుప్పాల రామకృష్ణ ఎం.డి.సలీం ధర్మపురి రామారావు తదితర ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# నేడు రఘునాథా చార్య స్వామి శత జయంతి వేడుకలు

### శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామీజి



**కర్నూలు, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** మహామహోపాధ్యాయ కవిశాబ్దిక కేసరి, ఉభయ వేదాంత పండితులు శాస్త్ర రత్నాకర, సత్సంప్రదాయ పరిరక్షణ సభ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ శ్రీరంగం నల్లాన్ చక్రవర్తుల రఘునాథాచార్య స్వామి వారి శత జయంతి వేడుకల సందర్భంగా గత నాలుగు రోజులుగా కర్నూలు శివారులోని గోదాగోకులం నందు జరుగుతున్న శ్రీమద్రామాయణ మహా యజ్ఞం అత్యంత వైభవంగా జరుగుతున్నదని శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామీజీ అన్నారు. గోదాగోకులం నందు గురువారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ శ్రీ రఘునాథ ఆచార్యుల వారి విద్వత్తు అసామాన్యం. ఇరవై ఒక్క సంవత్సరాల వయస్సులో సమస్త వేద ధర్మశాస్త్రాల పాండిత్యాన్ని ఆపోసన పట్టి దేశంలోని పండితులందరికీ బహిరంగచర్చకు రమ్మని సవాలు విసిరిన ధీశాలి. మహా పండితులకు శ్రీ భాష్యాన్ని ముమ్మారు ప్రబోధించిన విద్వత్ శిరోమణి. శ్రీ విష్ణు సహస్రనామావళికి తెలుగులో 1200 పుటలతో విస్తృతమైన వ్యాఖ్యను సామాన్య మానవులకు సైతం అర్థమయ్యేలా రచించిన సాహితీ దిగ్గజం. 95 సంవత్సరాల వయస్సులో కూడా అసాధారణ జ్ఞాపక శక్తిని కలిగి సంస్కృత తెలుగు సాహిత్య ధార్మిక గ్రంథాలలోని అనేకమైన సందేహాలను తీర్చి, సనాతన ధార్మిక సంప్రదాయక జీవన విధానాల గురించి మార్గోపదేశం చేసిన మహానుభావులు. వారి శత జయంతి ఉత్సవాల సందర్భంగా నాలుగు రోజులుగా నిర్వహించబడుతున్న శ్రీ రామాయణ మహా యజ్ఞ పూర్ణాహుతి వారి తిరు నక్షత్ర పవిత్ర తిథి సందర్భంగా శుక్రవారం నిర్వహించబడుతోంది. రామాయణాన్ని విశ్వ శ్రేయః కావ్యంగా అభివర్ణించి అత్యంత ప్రచారం కల్పించిన వారి జయంతి సందర్భంగా శ్రీమద్రామాయణ మహాయజ్ఞం నిర్వహించటము, అందులో భాగంగా రామాయణాన్ని గురించినటువంటి విభిన్న అంశాల పైన ప్రవచకులచే ప్రసంగాలు ఉంటాయి. చివరి రోజు శుక్రవారం దేశవ్యాప్తంగా వివిధ పీఠాధిపతులు, స్వామీజీలు, ముప్పది మందికి పైగా ఉభయ వేదాంత పండితులు పాల్గొని శ్రీ రఘునాథాచార్యుల వారి జయంతి ఉత్సవాలను నిర్వహించుకోవలసిన ఆవశ్యకతను, వారి విశిష్టతను వివరిస్తూ వారికి నివాళులర్పిస్తారు. పరమ పవిత్రమైన కార్యక్రమంలో రెండు వేలకు పైగా భక్తులచే విష్ణు సహస్రనామ పారాయణం కూడా నిర్వహించబడుతోంది. లోక కళ్యాణ కారకమైన ఈ కార్యక్రమంలో నగర వాసులంతా అత్యంత భక్తిశ్రద్ధలతో పాల్గొని గోదా రంగనాథ స్వామి కృపకు పాత్రులు కావాలని విజ్ఞప్తి చేశారు. భక్తులందరికీ భోజనాలతో పాటు శ్రీ గోదా రంగనాయికి ప్రసాదాన్ని భక్తులందరికీ అందించనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రయాగ్రాజ్ నుండి రాఘవ ప్రపన్న జీయర్ స్వామీజీ, శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరీ బృందావన రామానుజ జీయర్ స్వామీజీ, శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శఠగోపముని రామానూజ జీయర్ స్వామీజీ, గోదాగోకులం వ్యవస్థాపక అధ్యక్షులు మారం నాగరాజు గుప్త, ట్రస్టీ పల్లెర్ల నాగరాజు, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకట రెడ్డి, శ్రీమద్రామాయణ ప్రవచన యజ్ఞ సమన్వయకర్త డాక్టర్ తొగట సురేశ్ బాబు, గోదాపరివారం సభ్యులు పాలాది సుబ్రహ్మణ్యం, పెరుమాళ్ళ బాలసుధాకర్, వేముల జనార్ధన్, ఇటిక్యాల పుల్లయ్య, భీమిశెట్టి ప్రకాశ్, లింగం రవి, సురేష్, తలుపుల శ్రీనాథ్, పాలాది వెంకట సుబ్రహ్మణ్యం, చిత్రాల వీరయ్య, వేముల పవన్ కుమార్, డాక్టర్ నాగనారాయణ రావుపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. గురువారం జరిగిన శ్రీమద్రామాయణం విశిష్టతపై హిందీ అధ్యాపకులు యం.పార్వతి, తెలుగు ఉపాధ్యాయిని పసుపులేటి నీలిమ, అవధాని డాక్టర్ గంగుల నాగరాజు, యం గోపాలా చార్యులు, తదితరులు ప్రవచించారు.

# టిటిడి ఈవోను కలసిన గంగమ్మ గుడి చైర్మన్



**పలమనేరు, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** పలమనేరు శ్రీ తిరుపతి గంగమ్మ ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ శ్రీధర్ సభ్యులు తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో శ్యామలరావు గురువారం కలిశారు. తిరుపతిలోని పద్మావతి అతిథి గృహంలో ఈవోను మర్యాద పూర్వకంగా కలిసి ఆయనను సన్మానించారు. వచ్చేనెల పలమనేరులో జరగనున్న గంగమ్మ జాతరకు టీటీడీ తరఫున సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా వారు ఆయన్ను కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులతో పాటు గంగమ్మ గుడి మాజీ చైర్మన్ అమ్ములు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఆర్బిసి కుట్టి, జగన్, జనసేన నాయకులు అరుణ్ కుమార్ తదితరులున్నారు.

# తక్కువ ధరలతో బిఎస్ఎన్ఎల్ సేవలు




**అంబర్ పేట, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** వినియోగదారులకు నాణ్యమైన సేవలందించే లక్ష్యంతో పనిచేస్తుందని బి.ఎస్.ఎన్.ఎల్ సంస్థ పీజీఎం ఏరియా-1 ఆర్.పవనమూర్తి అన్నారు. బి.ఎస్.ఎన్.ఎల్.ఆధ్వర్యంలోబాగ్ అంబర్ పేట్ సెంట్రల్ ఎక్సైజ్ కాలనీలో గురువారం సర్వీసు క్యాంపును నిర్వహించారు. ఈ క్యాంపు ద్వారా వినియోగదారుల సమస్యలకు సత్వర పరిష్కారం చేయడం, సర్వీస్ క్వాలిటీ, మొబైల్ టారిఫ్ లను కస్టమర్లను వివరించి నూతన చేర్చుకోవడం జరుగుతుందన్నారు. బి.ఎస్.ఎన్.ఎల్ కస్టమర్లకు మెరుగైన సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఇతర నెట్ వర్క్ లతో పోలిస్తే ప్రస్తుతం బి.ఎస్.ఎన్.ఎల్.చౌకైన ధరలకు అత్యుత్తమ సేవలు అందిస్తూ. దూసుకెళుతుందన్నారు. ఎఫ్.టి.టి.హెచ్, హై స్పీడ్, సెక్యూర్డ్, సీమ్ లెస్ కనెక్టివిటీ అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డి.జి.ఎమ్. ఎమ్.నర్సింలు, ఏ.జి.ఎం.ఎస్.మురళీ కృష్ణ, జి.రాములు, ఎన్.గోపాల్ రెడ్డి, సి.ఎ.ఓ.రత్న సదానంద్, ఎమ్.టి.వి.జాహ్నవి, బి.ఎస్.ఎన్.ఎల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల పది నెలల బకాయిలు చెల్లించండి: సిపిఎం



**చింతూరు, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** చింతూరు మండలం ఏడుగు రాళ్లపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పల్లపు వెంకట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చింతూరు మండలంలో ఉన్నటువంటి గ్రామాలు ఉపాధి హామీ కూలీలకు ఉపాధి పనులు జరుగుతున్న ప్రదేశంలో ఉపాధి హామీ కూలీలకు అన్ని సౌకర్యాలు కల్పించాలి. మజ్జిగ టెంటు వాటర్ మెడికల్ కిట్టు సౌకర్యాలు కల్పించాలి. రోజురోజుకీ ఎండ తీవ్రత పెరుగుతున్న సందర్భంగా ఉపాధి హామీ కూలీలకు మౌలిక సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీలకు 10 నెలల నుండి పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలి. చెల్లించలేని పక్షంలో ఉపాధి హామీ కూలీలని అందరిని కూడా ఐక్యం చేసి ఆందోళన చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు సిసం సురేష్ పొడియం లక్ష్మణ్ మల్లం సుబ్బమ్మ సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు చింత రాంబాబు సవలం కన్నయ్య నాయకులు మడివి రాజేష్ సవలం దేశయ్య నాగమణి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ల వేతన బకాయిలు చెల్లించండి

### తహసీల్దార్‌కు ఎఫ్ఏల వినతి



**కారేపల్లి, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** ఉపాధీ హామీ పథకంలో పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల వేతన బాకాయిలు వెంటనే చెల్లించాలని ఎఫ్ఏలు గురువారం మండల అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఈసందర్భంగా పీల్ట్ అసిస్టెంట్ల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వీసం నర్సయ్య మాట్లాడుతూ మూడు నెలలుగా ఫీల్ట్ అసిస్టెంట్లకు వేతనాలు రావటం లేదన్నారు.వేతనాలు రాక ఎఫ్ఏలు అవస్థలు పడుతున్నామన్నారు. ఉద్యోగ భద్రత కోసం ప్రభుత్వాన్ని ఆర్జిస్తున్నామన్నారు. ఎఫ్ఏ లను ఎన్టీటీఈ లుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకం పని చేస్తున్న ఎఫ్ఏ లకు ఉద్యోగ భద్రత, పేస్కేల్ ఇస్తామని కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిందని దానిని నిలబెట్టుకోవాలని కోరారు. ఉపాధీ హామీలో పని చేస్తున్న సిబ్బంది సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్అసిస్టెంట్లు తాటి జానకి, ఈసం భద్రం, గుగులోత్ కేవ్లా, భూక్య గణేష్, సందీప్, సాయమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.



స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం కోరుకొండ నందు ముక్కినాడ గ్రామానికి చెందిన అన్నదాసు సాయిరాం స్వామివారికి నిత్య అన్నప్రసాద పథకమునకు 27 వేల రూపాయలు విరాళంగా సమర్పించారు. వారికి స్వామివారి దర్శనం చేయించి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.
*-కోరుకొండ, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):*

## కరీంనగర్ లో ఎస్ మొబైల్ స్టోర్ ప్రారంభం




**కరీంనగర్, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** కరీంనగర్ పట్టణంలో కొత్త ఆఫర్లతో ఎస్ మొబైల్ స్టోర్ పట్టణంలో నెంబర్ వన్ గా దూసుకెళుంది. పట్టణంలోని టూ టౌన్ ఏరియాలోని ఎస్ మొబైల్ స్టోర్ లో భారతదేశపు నెంబర్ వన్ గా నిలిచిన వివో కంపెనీ లోని కొత్త మోడల్ అయిన సరికొత్త టెక్నాలజీతో వివో వి50ఈ మొబైల్ ను గురువారం వివో మేనేజర్ కే.భాస్కర్ ఎస్.వికాస్ రావు ఆవిష్కరించారు. అనంతరం ఎస్ మొబైల్ షాప్ యాజమాన్యం పులి ప్రవీణ్ గౌడ్, వివో విబిఎ షాబాజ్ ఖాన్ లు మాట్లాడుతూ ముప్పైవేల తక్కువ ధరతో మొదటిసారి ఐపి68, ఐపీ69 వాటర్ ప్రూఫ్ టెక్నాలజీ, సోనీ ఐమాక్స్ కెమెరా ఇలా ఎన్నో ఫ్యూచర్లు ఉన్నాయని వారు తెలిపారు. అంతేకాకుండా వివో వి50ఈ మొబైల్ కొన్న ప్రతి కస్టమర్ కి అద్భుతమైన ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉన్నాయని, ఇలాంటి గొప్ప అవకాశాన్ని కస్టమర్లు సద్వినియం చేసుకోవాలని కోరారు. అలాగే మా ఎస్ మొబైల్ స్టోర్ లో ప్రతి కస్టమర్ కి ఇలా ప్రత్యేకమైన ఆఫర్ లు ఇస్తూ కస్టమర్ల మన్నలు పొందుతున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూషన్ సయ్యద్ యాసిన్, ఎన్.నరేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు పాలు పండ్లు రొట్టెలు పంపిణీ



**గోకవరం, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో నాయకులు గాజింగం సత్తిబాబు, ఉంగరాల రాము, హాస్పిటల్ కమిటీ సభ్యులు రాయవరపు శ్రీనివాసరావు, అల్లాడ అరుణ కుమారి, పిట్టా అరుణ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి రోగులకు పండ్లు పాలు రొట్టెలు, స్వీట్లు పంపిణీ చెయ్యడం జరిగింది. తెలుగు దేశం పార్టీలో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వనజ కుమారి, డాక్టర్ రామలక్ష్మి, డాక్టర్ ఝాన్సి, నాయకులు పోసిన ప్రసాద్, పులపర్తి బుజ్జి, గునిపే భరత్, లాజర్, మేడిశెట్టి వీరబాబు, రాజు తదితర నాయకులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## హిమోఫిలియా వ్యాధి ఉన్నవారు ఆరోగ్య జాగ్రత్తలు తప్పనిసరి

### జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ




**వికారాబాద్, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** హిమోఫిలియా వ్యాధి ఉన్నవారు సంబంధిత డాక్టర్లను సంప్రదించి, డాక్టర్ల సూచనల ప్రకారం వైద్య సేవలు పొంది. ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ వెల్లడించారు. ప్రపంచ హిమోఫిలియా దినోత్సవంను పురస్కరించుకుని వికారాబాద్ జిల్లా కేంద్రంలోని కొత్తగడి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ అధ్యక్షతన వైద్య సిబ్బందితో ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిమోఫిలియా వ్యాధి ఉన్నవారిలో రక్తం గడ్డకట్టే స్వభావం తక్కువగా ఉంటుందని అన్నారు. ఈ వ్యాధి జన్య సంబంధమైనదని,వంశపారంపర్యంగా వచ్చే అవకాశాలు ఉంటాయని తెలిపారు. హిమోఫిలియా వ్యాధి ఉన్నవారికి ప్రమాదవశాత్తు గాయాలైనప్పుడు అధికంగా రక్తస్రావం జరిగే అవకాశాలు మెండుగా ఉంటాయని స్పష్టం చేశారు. కావున జిల్లా పరిధిలోని డాక్టర్లు హిమోఫిలియా వ్యాధి ఉన్నవారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. వారికి ఆరోగ్య జాగ్రత్తల పైన వివరంగా అవగాహన కల్పించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప ఆరోగ్య విస్తరణ అధికారి వి.శ్రీనివాసులు, డాక్టర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్ ను పరామర్శించిన సంఘం నేతలు



**డోర్నకల్, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతున్న ఫోటోగ్రాఫర్ ఎల్లబోయిన యాకయ్యను పరామర్శించిన డోర్నకల్ మండల ఫోటోగ్రాఫర్లు గాయకులు ఉపేందర్, బు మున్సిపల్ కేంద్రంలోని యాదవ్ నగర్ లో గురువారం మహబూబాద్ జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సుభాష్ ఆదేశాలతో మండల ఫోటోగ్రాఫర్లతో కలిసి యాకయ్య ను పరామర్శించి వారి కుటుంబానికి మనోధైర్యం కల్పిస్తూ జిల్లా అధ్యక్షుడు దృష్టికి తీసుకెళ్లి అందే విధంగా సహకరిస్తామని గాయకులు ఫోటోగ్రాఫర్ ఉపేందర్ తెలిపారు, వారి వెంట మహబూబాద్ జిల్లా ఫోటోగ్రాఫర్ కార్యవర్గ సభ్యుడు బానోతు మోతిలాల్, కొలిపాక సాయికుమార్ కాడెం ఉపేందర్ బాలకృష్ణ భయ్యా నాగరాజు బాసాని నాగేష్ పాష పాల్గొన్నారు.

# వివాద రహితంగా భూములు ఉండాలన్నదే లక్ష్యం

### మక్తల్ ఎమ్మెల్యే వాకిట శ్రీహరి



**నారాయణపేట, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా మక్తల్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ భూ భారతి చట్టం 2025 పైన రైతులకు అవగాహన సదస్సు కార్యక్రమంలో నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తో కలిసి పాల్గొన్న మక్తల్ ఎమ్మెల్యే వాకిట శ్రీహరి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు తీసుకొచ్చిన 'భూ భారతి'ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఎమ్మెల్యే వాకిట శ్రీహరి గారు రెవెన్యూ యంత్రాంగాన్ని కోరారు. తెలంగాణలో వివాద రహిత భూ విధానాలు ఉండాలన్నదే ప్రభుత్వ ప్రయత్నమని స్పష్టం చేశారు. పైలట్ ప్రాజెక్టుగా తొలి విడత భూ భారతిని మక్తల్ మండలాల్లో చేపడుతున్నాము. ప్రజా పోరాటాల నుంచి పుట్టుకొచ్చిన రెవెన్యూ చట్టాలు, ప్రజల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా ఉండాలన్నదే ప్రభుత్వ ధ్యేయం. ఈ చట్టాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత రెవెన్యూ అధికారులపైనే ఉంది అని అన్నారు. రెవెన్యూ అధికారులను ప్రజలకు చేరువలో ఉంచాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం. అందుకోసమే 10954 గ్రామ పాలన అధికారులను నియమించ బోతున్నాం. గత పాలకుల తరహాలో రెవెన్యూ సిబ్బందిని ప్రజల ముందు దోషులుగా నిలబెట్టే ఆలోచనకు ప్రజా ప్రభుత్వం వ్యతిరేకం. అవినీతికి పాల్పడే వ్యక్తులపైన కఠినంగా వ్యవహరిస్తాం.కానీ వ్యవస్థపై కాదు. ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతుల నుంచి విజ్ఞప్తులను తీసుకుని వాటిని పరిష్కరించాలి. ప్రభుత్వలక్ష్యం నెరవేరాలంటే రెవెన్యూ సిబ్బంది మాత్రమే ఆ పనిని చేయగలరు. రెవెన్యూ సిబ్బంది రైతాంగాన్ని రెండు కళ్ల లాంటి వారు. రెవెన్యూ శాఖపైన కొందరు సృష్టించిన అపోహలను తొలగించాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది అని అన్నారు. ఆర్ ఓ ఆర్ భూమి హక్కుల పరిరక్షణ, రిజిస్ట్రేషన్ ముటేషన్ జరుగుతాయని తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేసిన ఎంపీ



**నంద్యాల, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** పేద రోగులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసా నిస్తుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. గురువారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కర్నూలు కార్యాలయంలో బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ భాదితులకు వెంటనే మంజూరు చేసి దైర్యం అందిస్తూ, ఆర్థిక భరోసా ఇస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదములు తెలిపారు. రాష్ట్రంలో ఆర్థిక కష్టాలు ఉన్నా పేద రోగులను ఆదుకునేందుకు సీఎం చంద్రబాబు ముందుంటున్నారని ఎంపీ శబరి అన్నారు. నంద్యాల నియోజకవర్గం గోస్పాడుకు చెందిన బాధితుడు గటిక రాంప్రసాద్ రెడ్డికి రూ.2,15,300 లక్షలు, పాణ్యం నియోజకవర్గం లక్ష్మీపురంపేటకు చెందిన పి.సాయి ప్రియకు రూ.56,273 వేలు, ఆళ్లగడ్డ కు చెందిన పి.చిన్న దస్తగిరికి రూ.79,502 వేలు, బనగానపల్లెకు చెందిన కె.జయంతి కి రూ.23,400 వేలు, కొత్తపల్లికి చెందిన గజ్జల వెంకట లక్ష్మి కి రూ.50,431 వేలు, కానాలకు చెందిన ముక్కు తిరుపతిరెడ్డి కి రూ.81 వేలు, బండి ఆత్మకూరు కు చెందిన పిట్టం వెంకట సుబ్బమ్మ కు రూ.75,090 వేలు, నంద్యాల బొమ్మలసత్రం కు చెందిన సోమ జయమ్మ కు రూ.25,227 వేలు, కర్నూలు వద్ద దొర్నిపాడుకు చెందిన జి.నాగేంద్ర కు రూ.30 వేలు ఇలా మొత్తం రూ.6,36,223 లక్షల విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను భాధితులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అందజేశారు. తన లెటర్ ద్వారా పేద రోగులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నిధులు వెంటనే విడుదల చేసిన సీఎం చంద్రబాబు నాయుడుకు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కృతజ్ఞతలు తెలిపారు.

# బిఆర్ఎస్ వరంగల్ సభను విజయవంతం చేయండి





### పార్లమెంట్ ఇన్చార్జి క్యామ మల్లేశం

**యాదగిరిగుట్ట, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** ఈనెల 27న టిఆర్ఎస్ రంజితోత్సవ సభను విజయవంతం చేయాలని ఆలేరు నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో పార్లమెంట్ బి ఆర్ ఎస్ ఇన్చార్జి కామ మల్లేశం విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27న వరంగల్లో జరిగే తెలంగాణ విజయోత్సవ సిల్వర్ జూబ్లీ ఉత్సవాల సభను విజయవంతం చేయాలని ఆలేరు నియోజకవర్గ నుండి 15 వేల మంది కార్యకర్తలను తరలి రావాలని ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేసి గ్రామాల నుండి కార్యకర్తలను సభకు తీసుకు రావాలని కార్యకర్తల సమావేశంలో అన్నారు. ప్రతి గ్రామాన కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రభుత్వాల వ్యతిరేకంగా ప్రజల నుండి ఉన్నదని దాని ద్వారానే ఈ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలనే ఏర్పాటు చేశామని అన్నారు. గత ప్రభుత్వ పాలనలో కెసిఆర్ చేసిన సంక్షేమ పథకాలను ప్రజలలోన గుర్తు చేసుకుంటున్నారని ప్రతి గ్రామాన కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకత ఉన్నదని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు జాప్యంలో రాజకీయంగా కాంగ్రెస్ పార్టీ వారే లబ్ధి చేకూరుస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల ప్రభుత్వం ప్రజల మధ్యన ఇచ్చిన హామీలను ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేరని ఎండిన ఎండిపోయిన పంట చేనులకు 40 వేల రూపాయల నష్ట పరిహారాన్ని చెల్లించాలని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత అన్నారు. గ్రామ గ్రామాన ప్రతి కార్యకర్తలు వరంగల్ సభకు సరైన రావాలని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భోనగిరి పార్లమెంట్ బి.ఆర్.ఎస్ పార్టీ ఇన్చార్జి క్యామ మల్లేశం, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్, మాజీ ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత రెడ్డి, డిసిసిబి మాజీ చైర్మన్ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, గొంగిడి మహేందర్ రెడ్డి, యాదగిరిగుట్ట బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు, కర్రి వెంకటయ్య, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీద రవీందర్ గౌడ్, యాదగిరిగుట్ట మాజీ జెడ్పిటిసి తోటకూరి అనురాధ, యాదగిరిగుట్ట పిఎసిఎస్ చైర్మన్ ఇమిడి రామచంద్రారెడ్డి, ఆలేరు నియోజకవర్గంలోని వివిధ మండలాల బి ఆర్ ఎస్, పార్టీ అధ్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేటలో భూ భారతిపై అవగాహన సదస్సు




**సిద్దిపేట, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** యేళ్ల తరబడి భూ సమస్యల పరిష్కారం కోసం తడపడుతున్న ప్రజలకు ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం, ధరణి స్థానంలో కొత్త భూ హక్కుల రికార్డును, భూ భారత్ చట్టంతో రూపకల్పన చేసిందని సిద్దిపేట జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని విపంచి కళానిలయంలో భూ భారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొదటగా భూ భారతి చట్టం గురించి అదనపు కలెక్టర్ రెవెన్యూ మహమ్మద్ హమీద్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ మాట్లాడుతూ, భూ సమస్యలను పరిష్కరించేలా భూ భారతి లాంటి చారిత్రాత్మక చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన చేసిందని, భూభారతి చట్టం గురించి సంపూర్ణ అవగాహనను ప్రజలకు కల్పించే దిశగా ఇదే తరహాలో ఈ నెల చివరి వరకు జిల్లాలోని అన్ని మండలాల్లో అవగాహన సదస్సులను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. గతంలో భూమి విషయంలో తహసీల్దార్ లేదా ఆర్డిఓ వద్ద తీసుకున్న నిర్ణయం సరైనది కాదని భావించిన పక్షంలో నేరుగా అప్పిలు చేసుకునే అవకాశం లేకపోగా సివిల్ కోర్టుకు ఆశ్రయించాల్సి వచ్చేదని, కానీ ఇప్పుడు తహసీల్దార్ వద్ద మ్యుటేషన్ పై భూ హక్కు దారులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ, పిర్యాదులు చేస్తే వాటిని పరిశీలించి ఏడు రోజులలోగా నోటీసు జారీ చేసి పూర్తి విచారణ అనంతరం నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. ఒకవేళ మ్యుటేషన్ జరిగిపోయిన పక్షంలో ఆర్డిఓ వద్దకు వెళ్లవచ్చని దానిపై కూడా అభ్యంతరాలు ఉన్నట్లయితే జిల్లా కలెక్టర్ వద్దకు కూడా వెళ్ళవచ్చని అన్నారు. ప్రజలకు అక్కడ కూడా అభ్యంతరం ఉన్నట్లయితే ల్యాండ్ ట్రిబ్యునల్ కు వెళ్లవచ్చని అన్నారు. నోటీసు స్థితిని బట్టి ఏడు రోజులనుంచి తొంబై రోజుల్లోగా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈనామ్, సీలింగ్, భూదాన్ వక్ఫ్ చట్టాలను, ల్యాండ్ పర్చేస్ స్కీంలను భూభారతి లో పొందుపరచడం జరిగిందని, సాదాబైనామా గురించి సెక్షన్ 6 లో స్పష్టంగా వివరించిందని, 12 సంవత్సరాల వరకు పొజిషన్ లో ఉన్నట్లయితే దానిపై చర్యలు తీసుకోవడానికి ఆర్డిఓ నిర్ణయాధికారిగా ఉంటారన్నారు. ప్రతి మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లే, ప్రతి భూమికి జియో భూధార్ కార్డులను జారీ చేయడం జరుగుతుందని, అదే విధంగా ప్రతి గ్రామంలో వ్యవసాయ, వ్యవసాయేతర భూముల రికార్డులను కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, సిద్దిపేట ఆర్డిఓ సదానందం, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కృషితో విద్యుత్ సమస్యలకు మోక్షం



**కోరుకొండ, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ కృషితో రాజానగరం మండలం రైతులకు, ప్రజలకు తీరనున్న నీటి కష్టాలు.ఆదికవి నన్నయ్య యూనివర్శటీ వద్ద 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రం శంకుస్థాపన కార్యక్రమం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ చేతుల మీదుగా గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొని కొబ్బరి కాయ కొట్టి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. వీరితో పాటు రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, రాజానగరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ నీరుకొండ వీరన్న చౌదరి, రాజానగరం ఎంపీడీఓ ఝాన్సీ, నన్నయ్య విసి, రెజిస్ట్రార్, ఎలక్ట్రిక్ డిపార్టుమెంటు డీఈ, ఏఈ, ఈఈ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారమే భూ భారతి లక్ష్యం

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**గన్నేరువరం, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** భూ సమస్యల పూర్తి పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన ఆర్వోఆర్, భూ భారతి చట్టం రూపకల్పన చేసిందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.మండలకేంద్రంలోనిప్రైవేట్ పంక్షన్ హాల్ లో గురువారం భూభారతిచట్టంపై అవగాహన సదస్సులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న భూసమస్యలు పరిష్కారం కానున్నాయని,భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను గురించి రైతులకు వివరించారు.రాష్ట్రంలోని 4 మండలాలలో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలవుతుందన్నారు. ఈ చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు జిల్లాలో ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 30 వరకు ప్రతి మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. మనిషికి ఆధార్ కార్డులాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని తెలిపారు. ప్రస్తుతం ధరణిలో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి మహేశ్వర్, తహసీల్దార్ నరేందర్,మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి,ఎంపీడీఓ శ్రీనివాస్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## వెలువర్తిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**వలిగొండ, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** వలిగొండ మండలం వెలువర్తి గ్రామం ఐ.కె.పి సెంటర్ ను ప్రారంభించిన గ్రామ సంఘం అధ్యక్షురాలు, సుగుణమ్మ, అంజమ్మ మార్కెట్ యార్డు డైరెక్టర్ ఉక్కుర్తి చంద్రయ్య, మహిళలు, ప్రజా ప్రతినిధులు. ఉక్కుర్తి స్వామి,మల్లం సాలయ్య,కల్కురి చంద్రయ్య, ముత్యాలు ఎడవెళ్లి బిక్షం, నర్సమ్మ, కల్కురి శంకరయ్య, ఎడవెళ్లి నర్సింహా,స్వామి, కుచ్చిళ్ళు నగేష్, వేముల మణికాంత్, గ్రామ పెద్దలు రైతులు, ఎ.పి.యం జాని,సి.సి రవీందర్ వి.ఓ.ఎ కల్కురి నర్సింహ శ్రీలత పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో పిల్లలను చేర్చకండి

### ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు



**వలిగొండ, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** వలిగొండ మండల కేంద్రంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ వలిగొండ శ్రీ చైతన్య కార్పొరేట్ పాఠశాలలో అడ్మిషన్లు తీసుకొని మోసపోవద్దన్నారు. గతంలో హడావుడిగా ఎలాంటి పర్మిషన్ లేకుండా అడ్మిషన్ వర్క్ ప్రారంభించినప్పుడు వందలాది సంఖ్యలో విద్యార్థుల అడ్మిషన్లు తీసుకొని పాఠశాల సీజ్ కావడంతో తల్లిదండ్రులు డబ్బులు నష్టపోయిన పరిస్థితి ఉంది అన్నారు. మళ్లీ గతం లాగానే పూర్తిస్థాయిలో పర్మిషన్ లేకుండా అక్కడమీక్ ఇయర్ ముందే అడ్మిషన్ వర్క్ ప్రారంభించడం సరైన్నది కాదున్నారు. మండల విద్యాధికారి వెంటనే స్పందించి చైతన్య పాఠశాల పైన చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి పూర్తి స్థాయిలో పర్మిషన్ లేని పాఠశాలలో మీ పిల్లలను చేర్చి అడ్మిషన్లు వేసి భవిష్యత్ నష్టపరచొద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు బుగ్గ ఉదయ్,మండల అధ్యక్షులు మైసొల్ల నరేందర్, సాయి వంశీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల బకాయిలు చెల్లించండి: తాడూరి

**సిద్దిపేట, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం పోసన్ పల్లి గ్రామంలో గురువారం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తాడూరి రవీందర్ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని జరుగుతున్న ప్రాంతానికి చేరుకొని, ఎండ తీవ్రతనుబట్టి ప్రభుత్వ అధికారులు మంచినీటి వసతులు, టెంట్లవంటివి ఉపషమనకోసం కలిపిస్తున్నారా లేదా, కూలీ డబ్బులు సకాలంలో అందుతున్నాయా లేదా అని ఉపాధి హామీ కూలీలను అడిగి తెలుసుకున్నారు. గత మూడు నెలల నుండి డబ్బులు రాక పోవడం లేదని, నిత్యావసర సరుకులు ఇంటి ఖర్చులు ఎల్లలేక అనేక ఇబ్బందులు పడుతాన్నామని వివరించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కూలీలకు సకాలంలో కూలీ డబ్బులు చెల్లించి ఆదుకోవాలని, ఈ పనిలో ఎక్కువ మంది ఎస్సీ బీసీ సామాజిక వర్గానికి చెందిన వారే ఉంటారని అన్నారు. కూలీల ఇబ్బందులను అధికారులు గ్రహించి సకాలంలో కూలీ డబ్బులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పనులు చేసే దగ్గర ఉపాధి హామీ కూలీలకు కనీసం అక్కడ



మంచినీళ్లు కూడా అందుబాటులో ఉంచకపోవడం విచారకరమని అన్నారు. కూలీలకు ప్రమాదవశాత్తు ఏమైనా దెబ్బ తగిలితే ప్రథమ చికిత్స చేయడానికి కిట్టు కూడా అందుబాటులో లేకుడా పనులు చేయించడం ఏమిటని అన్నారు. ఇప్పటికైనా అధికారులు ఉపాధి కూలీలకు కావలసిన వసతులను అందుబాటులో ఉంచేల చర్యలు తీసుకోవాలని అన్నారు. అంతేకాకుండా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని దినాలు 200 రోజులకు పెంచాలని, రోజుకు ఉపాధి హామీ కూలీలకు 600 రూపాయలు ఇవ్వాలని పనిచేసే ప్రతి ఉపాధి హామీ కూలీలకు జాబ్ కార్డులు ఇవ్వాలని గడ్డపార పట్టి తవ్వే వారికి ఐదు రూపాయలు అదనంగా ఇవ్వాలని గడ్డపార, సాన పెట్టడానికి అయ్యే ఖర్చులు గతంలో డబ్బులు ఇచ్చేవారని ఇప్పుడు ఆ డబ్బులు ఇవ్వడం లేదని అన్నారు. ఉపాధి హామీ కూలీలకు ఎప్పటికప్పుడు ప్లే స్లిప్పులు ఇవ్వాలని తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు అన్ని సదుపాయాలు కల్పించాలని లేనిపక్షంలో ఉపాధి హామీ కూలీలను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పుట్ట లక్ష్మణ్ పిట్ల కనకయ్య పుట్ట అశోక్ పుట్ట వంశీ పుల శివమ్మ పీట్ల లచవ్వ లక్ష్మి బోడబట్ల నగవ్వ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడిలో చిన్నారులకు అన్నప్రాసన



**బెల్లంకొండ, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలో ఎస్సీ అంగన్వాడి సెంటర్ నందు డాక్టర్ ఆర్. శ్రీనివాస్ ఆయుష్ వైద్య అధికారి ఆధ్వర్యంలో పోషణ పక్వాడ పౌష్టికాహార' పక్షోత్సవాలు భాగంగా గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పోషకాహార కిట్లను పంపిణీ చేయడం జరిగింది చిన్న పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పోషకాహారం లోపం పైన అవగాహన సదస్సు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్నపిల్లలను బాలింతలు గర్భిణీ స్త్రీలు వృద్ధులు దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు ఈ వేసవి కాలంలో జాగ్రత్తలు పాటించాలి. వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించవలెను. తృణధాన్యాలు ఆకుకూరలు పండ్లు ఈ సీజన్లో దొరికే ఆహార పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి, మంచినీరు కూడా ఎక్కువగా తాగాలి మజ్జిగ గంజి రాగి జావా ఎక్కువగా తీసుకోవలెను చిన్న పిల్లలకు ఏడవ మాసం చిన్నారికి అదనపు పోషక ఆహారం బాలమృతం ఇవ్వవలెను. కొబ్బరి నీరు త్రాగవలెను. నిమ్మకాయ రసంలో చిటికెడు ఉప్పు కొంచెం పటికబెల్లం వేసుకొని కలిపి త్రాగవలెను. బాలింతలు గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తప్పకుండా తీసుకొనవలెను అంగన్వాడి సెంటర్ నందు ఇచ్చే రాగి పిండి బెల్లం ఖర్జూరాలు పాలు గుడ్లు ఎండుద్రాక్ష పల్లి చెక్క అంగన్వాడి సెంటర్ నుండి ఇచ్చే పోషకాహార కిట్టు పంపిణీ చేయడం జరిగింది. గర్భిణీ స్త్రీలకు వెయ్యి రోజుల ప్రాముఖ్యత గురించి తెలియపరచి బాలింతలను గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించి వడదెబ్బ నివారణ జాగ్రత్తల గురించి తెలియపరిచి వ్యాధి నిరోధక శక్తిని పెంచడానికి ఆయుష్ మందులను పంపిణీ చేయడం జరిగినది. అనంతరం ఏడవ మాసం వచ్చిన చిన్నారికి అన్నప్రాసన చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ నాగేంద్రం, వెంకటరత్నం విశ్రాంతమ్మ గోవిందమ్మ సమీరా పర్వీన్ హసీనా ఆయుష్ సిబ్బంది వెంకటరామయ్య తల్లితండ్రులు పాల్గొన్నారు.

## పాటిమీదిగుంపులో.. అధ్వానంగా అంతర్గత రహదారులు

**కారేపల్లి, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** కారేపల్లి మండలం పాటిమీదిగుంపులో అంతర్గత రహదారులు ఆధ్వానంగా ఉండి వర్షకాలం అవస్థలు పడుతున్నామని గ్రామస్తులు సీపీఐ(ఎం) బృందానికి విన్నవించుకున్నారు. గురువారం పాటిమీదిగుంపులో సీపీఐ(ఎం) సమస్యలపై సర్వేను నిర్వహించారు. సర్వేలో డ్రైనేజీ వ్యవస్థ లేక వీధులతో పాటు ఇండ్లు బురదమయం అవుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. పదకొండేళ్లుగా పక్కా ఇండ్లు, రేషన్ కార్డులు జారీ కాక పోవటంతో ఉమ్మడి కుటుంబాలలో రేకులు, తడికలు అడ్డుపెట్టుకోని కాపురాలు చేసుకుంటున్నట్లు సర్వే బృందంతో గ్రామస్తులు వాపోయారు. రేషన్ కార్డులు ఇవ్వక పోవటంతో పేదలకు సంక్షేమ ఫలాలు దరిచేర లేదు. గ్రామంలో అధికంగా గిరిజన రైతులు వారికి పోడు భూమి ఆధారం. పోడులో నీటి వసతికి బోర్లు వేయటానికి, విద్యుత్ కనెక్షన్ అటవీ అధికారుల అడ్డంకులు పెరిగాయని పోడు రైతులు వాపోయారు. మిషన్ భగీరథ నీరు రాక త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందని గ్రామస్తులు సర్వే బృందానికి వివరించారు. సమస్యలను అధికారుల



దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కృషి చేస్తామని సీపీఐ(ఎం) నాయకులు హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారానికి జరిగే పోరాటంలో గ్రామస్తులు పాలు పంచుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యురాలు సురభాక ధనమ్మ, శాఖ కార్యదర్శి సర్వయ్య, నాయకులు ధరావత్ వినోద్, ఈసం వీరస్వామి, బచ్చల వెంకన్న, కరపటి రాంబాయమ్మ, బచ్చల బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చింతూరుకు వన్నెతెచ్చిన ఇంటర్ విద్యార్థి ప్రత్యూష

- బిఎఫ్ఎస్సి గ్రూప్ లో 964 మార్కులతో స్టేట్ ఫస్ట్ ర్యాంక్
- సన్మానించిన విద్యా శాఖ మంత్రి నారా లోకేష్

**చింతూరు, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** అల్లూరి జిల్లా చింతూరు మండలం చట్టి గ్రామానికి చెందిన పింగళి. అంజిరెడ్డి - కృష్ణవేణి దంపతుల బిడ్డ పింగళి ప్రత్యూష పదవతరగతి చింతూరు జిల్లా పరిషత్ పాఠశాలలో చదివి పేదరికంతో కొన్నాళ్ళు తన చదువును అపి తిరిగి ఎన్ టి ఆర్ జిల్లా తిరువూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒకేషనల్ ఇంటర్ లో ఫిషరీస్ సైన్స్ గ్రూప్ లో ఉచిత ప్రవేశం పొంది ఆర్థిక స్తోమత సరిగా లేక బాలికల వసతి గృహంలో ఉండి చదువుతూ 964 మార్కులతో మన రాష్ట్రం లోనే మొదటి ర్యాంక్ సాధించింది. ఈ విషయం తెలిసిన విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పింగళి ప్రత్యూషను అమరావతిలో శాలువతో సత్కరించి ల్యాప్టాప్ ను బహుకరించారు. ప్రశంసలు అందుకున్న మన చట్టి కి చెందిన పింగలి ప్రత్యూష. ఒకేషనల్



సీనియర్ ఇంటర్లో ప్రత్యూష కు స్టేట్ ఫస్ట్ ర్యాంక్ రావడంతో చింతూరు చట్టి షోషల్ మీడియా గ్రూప్లలో తనను అభినందించారు. పలువురు. పేదరికంలో ఉన్న ప్రత్యూష మరింత ఉన్నత చదువులలో రాణించాలంటే ప్రభుత్వం ప్రోత్సాహించాలని, దాతలు కూడా సహకరించి ప్రతిభ ఉన్న తనను ప్రోత్సాహించాలని కోరుకుంటున్నారు.

## నృత్య దిగ్గజం రామాంజ నేయులుకు నివాళి

**రామాంజనేయులు అకాల మరణం బాధాకరం: పటాన్ ఉమ్మర్ ఖాన్**

**మల్కాజిగిరి, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** రెండు తెలుగు రాష్ట్రాలలోని శాస్త్రీయ నృత్యకారుడు పి.రామాంజ నేయులు అకాల మరణం బాధాకరమని హెలెన్ కెల్లర్స్ స్కూల్ ఫర్ ది డెఫ్ వ్యవస్థా పకుడు, చైర్మన్ పటాన్ ఉమ్మ ర్ ఖాన్ అన్నారు. గురువారం నేరేడ్ మెట్ లోని హెలెన్ కెల్లర్స్ స్కూల్ ఫర్ ది డెఫ్లో ఏర్పాటు చేసిన సంతాప సభ లో మృతుని చిత్ర పటానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉమ్మర్




ఖాన్ మాట్లాడుతూ రామాంజనేయులు ఈ నెల 15 వ తేదీన తిరుపతిలో కన్నుమూశారని తెలిపారు. హెలెన్ కెల్లర్స్ స్కూల్ ఫర్ ది డెఫ్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపక సభ్యులు, కార్యనిర్వాహక సభ్యులలో రామాంజ నేయులు ఒకరు అని చెప్పారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థించారు. రామాంజనేయులు శాస్త్రీయ నృత్యంలో, నాటక రంగంలో ఒక దిగ్గజ మన్నారు. ఆయన ఆంధ్రప్ర దేశ్, తెలంగాణలోని వేలాది యువతకు ఈ శాస్త్రీయ కళలను నేర్పించారని, ఆయ న నటరాజ్ రామకృష్ణ శిష్య డని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని పురాతన దేవా లయాల నుండి తెలంగాణ పరేణి నృత్యాన్ని ఆవిష్క రించడానికి ఆయన ఎంతో కృషి చేశారన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నుండి ఆయనకు అనేక అవార్డులు లభించాయని తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల కమిటీతో ఎంపీడీవో సమావేశం



**ఆలేరు, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** ఆలేరు మండలం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ నందు ఇందిరమ్మ ఇల్ల కమిటీలతో సమావేశం నిర్వహించి ఇందిరమ్మ ఇండ్ల పథకంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి గోపాల్ ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, ఏపీవో ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు, కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది. ఇందిర ఇండ్ల కమిటీలు లబ్ధిదారుల ఎంపికలు నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని కోరారు.

## ట్రాక్టర్ బోల్తా పడిడ్రైవర్ మృతి



**నిజాంపేట్, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లా శాఖపూర్ లో ధాన్యం లోడుతో డీసీఎంఎస్ సెంటర్ కు వెళ్తున్న సెంటర్ సమీపంలో ట్రాక్టర్ అదుపుతప్పి రోడ్డు క్రిందకు దూసుకు వెళ్లిన ఘటనలో ట్రాక్టర్ డ్రైవర్ అశోక్ (38)అక్కడికక్కడే మృతి చెందిన విషయం తెలియగానే గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి మృతుడి కుటుంబం కన్నీటి పర్యంత మయ్యారు. మృతుడి భార్య సవిత ముగ్గురు పిల్లల అశ్విని కృతిక యశ్వంత్. అందులో ప్రయాణిస్తున్న సూర్న లక్ష్మయ్య సూర్న బాల్ రాజ్ కు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న మాజీ ఎంపీపీ సాయిరెడ్డి క్షతగాత్రులను పారమర్శించి నారాయణఖేడ్ ఏరియా ఆస్పత్రికి తరలించడం జరిగింది. సమాచారం తెలుసుకున్న నారాయణఖేడ్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## నల్లాలకు మోటార్లు బిగిస్తాం..!

**సరిపడా నీళ్లు సరఫరా చేయక, జరిమానాలు విధిస్తామంటే ఎలా**

**అత్తాపూర్ కార్పొరేటర్ సంగీత**

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** అత్తాపూర్ డివిజన్ ప్రజలకు సరిపడా త్రాగు నీటిని సరఫరా చేయకుండా లో ప్రేషర్ తో సరఫరా చేస్తూ పైగా నల్లాకు మోటార్ బిగిస్తే జరిమానా విధిస్తామని ప్రజలను తీవ్ర భయ భ్రాంతులకు గురించేయడం సబబు కాదన్నారు. అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ సంగీత అన్నారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ



డివిజన్ లో ప్రజలకు సరిపడా సమయ పాలన లేకుండా కొద్దిసేపు లో ప్రేషర్ తో త్రాగు నీటిని అందిస్తున్నారని, అన్నారు. నీరు సరిపోక పోవడంతో నల్లాకు మోటార్లను బిగించి నీటిని తీసుకుంటున్నారని అన్నారు. అలాంటిది,నల్లాకు మోటార్ బిగిస్తే జరిమానా విధించడం సమంజసం కాదన్నారు. ప్రజలకు సరిపడా నీటిని హై ప్రేజర్ తో సరఫరా చేయాలన్నారు. జరిమానా విధిస్తే జలమండలి కార్యాలయం వద్ద ప్రజలతో కలసి పేద్ద ఎత్తున ఆందోళన చెపడతామని హెచ్చరించారు.

## గుండె గూడెంలో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర



**ఆలేరు, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** ఆలేరు మండల కేంద్రంలోని గుండెగూడెం గ్రామంలో ఏఐసిసి, టి పి సి సి, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న వారి ఆదేశాలతో ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోండ్రోజు వెంకటేశ్వరరాజు ఆలేరు ఏఎంసీ డైరెక్టర్,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చిలుకు కిష్టయ్య మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దూసరి మురళీధర్ గౌడ్ గుండెగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు దూసరి ఆంజనేయులు గౌడ్ యూత్ అధ్యక్షుడు చెక్కిళ్ల ప్రశాంత్ సీనియర్ నాయకులు మల్లేష్ మల్లారెడ్డి బైరపాక ఇసాక్ ఏలియా ఆదం బిక్షపతి సుభాష్ శ్రీకాంత్ శివ రంజిత్ ప్రవీణ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తోటి స్నేహితునికి పరామర్శ



**ధర్మపురి, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** ధర్మారం మండలం గోపాలరావుపేట గ్రామానికి చెందిన పసుపునుటి సత్యనారాయణ తండ్రి దివంగత పసుపునూటి ఆశయ్య సంతాప సభ సందర్భంగా ఆయన కుమారుడు సత్యనారాయణతో చదువుకున్న చిన్ననాటి మిత్రులు వారి కుటుంబాన్ని పరామర్శించి ఆశయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని, సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆకారి రాజేశం, బోయిని తిరుపతి, సింగమల్ల లింగయ్య, పొన్నవేని కొమురయ్య, ఆవుల రాజేష్, ఏంపల్లి శ్రీప్రవీణ్, గుమ్ముల నర్సయ్య, చిలకపల్లి సత్యనారాయణ, తోకల వంశీ, నూనె రవి, సిరిపురం వెంకటేష్,భొంగాని తిరుపతి, పెంచికల లింగమూర్తి, పసుపునుటి సత్యం, సుదర్శన్, ముకుందంతో పాటు మిత్రులు పాల్గొన్నారు.



కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ పుట్టినరోజు వేడుకలు రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వర ఆధ్వర్యంలో జగ్గంపేట మండలం రామవరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామవరం మాజీ సర్పంచ్ మండపాక వెంకటాచలం (చిన్న) రామవరం ఎంపీటీసీ సభ్యులు దొడ్డ శ్రీను, జనసేన మండల తెలుగు యువత అధ్యక్షులు మొగిలి గంగాధర్,చనిపోయిన నూకరాజు, నీలం నాగులు, అడబాల అయ్యప్ప, గ్రామ పార్టీ అధ్యక్షుడు మండపాక పెద్దకాపు, అడపా చక్ర రావు, మరుకుర్తి గంగాధర్, శాఖ వీర్రాజు మండపాక సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

*-జగ్గంపేట, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):*

## ఘనంగా లక్ష్మీ గణపతి దేవస్థానం బ్రహ్మోత్సవాలు



**అల్వాల్, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** అల్వాల్ పట్టణ పరిధిలోని కానాజీ గూడలో గల మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం నవమ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజు గురువారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి సుప్రభాత సేవ, విశేష అభిషేకం, మూలమంత్ర జపము, మంటప స్థాపిత దేవత పూజలు నిర్వహించామని ఆలయ వ్యవస్థాపకులు, కార్యనిర్వాకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి చెప్పారు. ఆలయంలో స్వయంగా భక్తులచే లక్ష్మీ గణపతి హెూమం,లక్ష్మీ కుబేర హెూమం, లక్ష్మీ నారసింహ హెూమం, సుదర్శన హెూమం, చండీహెూమం, మృత్యుంజయ, రుద్ర హెూమం వంటి హెూమాలను నిర్వహించారు. తదనంతరం తీర్థ ప్రసాద వితరణ, అన్నప్రసాద వితరణ గావించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని హెూమాలలో పాల్గొన్నారు.

## దుప్పి మాంసాన్ని స్వాధీనం చేసుకున్న ఫారెస్ట్ అధికారులు

**దమ్మపేట, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** దమ్మపేట మండల పరిధిలోని చన్నువారిగూడెం గ్రామంలో దుప్పిమాసం కలకలం రేపింది. మండల పరిధిలోని చన్నువారిగూడెం గ్రామంలో ఓ జీడితోటలో దుప్పిమాసం విక్రయిస్తున్నారు. అనే పక్కా సమాచారం అందుకున్న దమ్మపేట ఫారెస్ట్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకోవడంతో అక్కడివారు మాంసం, దుప్పి చర్మం అక్కడే వదిలి పారిపోయారు. దీనిలో తోట యజమాని పాత్ర ఉందని అనుమానిస్తూ ఒకరిని అదుపులోనికి తీసుకున్నట్టు సమాచారం అందుతుంది. అయితే ఈ వ్యవహారంలో అధికార ప్రతిపక్ష నాయకులు జోక్యం చేసుకున్నట్టు తెలుస్తుండగా దుప్పి మాంసం వ్యవహారంలో పూర్తి వివరాలు తెలియకుండా అధికారులు గోప్యత పాటిస్తున్నారు.



## శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో అన్నదానం



**తిరుపతి, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** టిడిపి నాయకుల ఆనంద్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తిరుపతి పార్లిమెంట్ ఆర్గనైసింగ్ సెక్రటరీ, టౌన్ బ్యాంకు మాజీ వైస్ చైర్మన్ బిడ్డల ఆనంద్ యాదవ్ జన్మదిన సందర్భంగా స్థానిక ఆర్ సి రోడ్డు లోని పలని థియేటర్ సమీపంలో ఉన్న వేణుగోపాల్ స్వామి ఆలయం దగ్గర తులసి యాదవ్ యూత్ ఆధ్వర్యంలో 500 మందికి అన్నదానం చేశారు. యాదవులందరూ కలిసి ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ చార్జి తిరుపతి మాజీ శాసనసభ్యులు మున్నూరు సుగుణమ్మ నివాసం వద్ద వారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. ఆనంద్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా దృశ్యాలు వాళ్ళు కప్పి శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులను అందజేశారు. ఇందులో భాగంగా డిప్యూటీ మేయర్ అర్సీ ముని కృష్ణ శుభాకాంక్షలు తెలపడం అలాగే పలువురు టిడిపి నాయకులు శుభాకాంక్షలు తెలపడం జరిగిందన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో బి.జి. కృష్ణ యాదవ్, దంపూరి భాస్కర్ యాదవ్,అన్నా అనిత యాదవ్, దన శేఖర్ యాదవ్, మధు, శీను యాదవ్, శంకర్ యాదవ్, తులసి యాదవ్ యూత్ పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

## ఎమ్మెల్యే నాయిని నరేందర్ రెడ్డి



**వరంగల్, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** వరంగల్ పశ్చిమ లోని 29వ డివిజన్ కు సంబంధించి కళ్యాణ లక్ష్మి చెక్కుల కార్యక్రమం హనం కొండ బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో 29వ డివిజన్ కు సంబంధించి 13 మంది లబ్ధిదారులకు చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా డివిజన్ లబ్ధిదారులకు అందజేపించిన 29వ డివిజన్ అధ్యక్షులు ఓరుగంటి పూర్ణ ఆధ్వర్యంలో డివిజన్ నాయకులు సౌరం బాలకృష్ణ ముప్పు సతీష్ పాకాల మురళీకృష్ణ కేశవరాజు నటిష్ సందరగిరి రమేష్ డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాల గొంతు నొక్కడం హేయమైన చర్య

## తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ




**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నేషనల్ హెరాల్డ్ కేసు నందు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లను చేర్చడంపై కలెక్టర్ ఆఫీస్ వద్ద నిరసన కార్యక్రమం చేయడం జరిగినది. తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి చర్యలు ప్రతిపక్షాల గొంతు నొక్కి వేయడమని ఇటువంటి దుశ్చర్య పాల్పడడం వల్ల రాజ్యాంగం అబాసు పాలవుతుందని, ప్రతిపక్షాలను ఎదుర్కొనలేక ఇటువంటి కేసులు పెట్టి భయ పెట్టాలనుకోవడం సబబు కాదని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ఇప్పటి నుంచే భయాందోళనకు గురవుతున్న బిజెపి ప్రభుత్వం అని తెలియజేశారు. బాలగురవం బాబు మాట్లాడుతూ ఇటువంటి కేసులతో కాంగ్రెస్ పార్టీ నీ భయపెట్టలేరని బిజెపి పార్టీ కక్షపూరితంగానే కాంగ్రెస్ పార్టీ అణచివేయాలని అగ్ర నేతలపై కేసులు బనాయిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాంభూపాల్ రెడ్డి, తమటం వెంకట నరసింహులు, చిట్టిబాబు,ఐరాల లోకేష్ రెడ్డి, మల్లికార్జున, కర్రీముల,శివ బాలాజీ, సురేందర్ రెడ్డి,ఆంటోనీ, మునిరాజా, మహేష్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి మీడియో కోఆర్డినేటర్ గా నాగమల్లి



**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్ గా మాజీ కౌన్సిలర్ నాగమల్లి దుర్గాప్రసాద్ ను నియమించారు. ఆ మేరకు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రకటించారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో చర్చించి నియామకాన్ని ఖరారు చేశారు. మీడియాకు సంబంధించిన వ్యవహారాలను చూసుకునేలా బాధ్యతలు అప్పగించారు. సౌమ్యుడు, వివాదారహితుడు తెలుగు యువత పట్టణ అధ్యక్షులుగా పనిచేసిన అనుభవం నేపథ్యంలో మీడియాతో కలిగిన సన్నిహిత సంబంధాలు ఈ పదవి రావడానికి కారణమైంది. మీడియా కోఆర్డినేటర్ గా ఎన్నికైన దుర్గాప్రసాద్ ను ఈ సందర్భంగా శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పలువురు ఘనంగా సత్కరించారు. అనంతరం దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులకు ఎమ్మెల్యే కార్యక్రమానికి సంబంధించి ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందిస్తానని తెలిపారు. అలాగే విలేకరుల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని పాత్రికేయల అభివృద్ధి సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే అప్పగించిన ఈ బాధ్యతలను అంకితభావంతో సమర్థవంతంగా నిర్వహిస్తానని స్పష్టం చేశారు.

# ఐరన్ మాత్రలు సక్రమంగా అందించాలి

## డీ ఎం హెచ్ ఓ డా.సాంబ శివరావు

**వరంగల్. ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డీ ఎం హెచ్ ఓ డాక్టర్ బి సాంబశివరావు అధ్యక్షతన అనీమియా ముక్తుభారత్ ఫ్యామిలీ ప్లానింగ్ లాజిస్టిక్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం మీద ఒక రోజు శిక్షణ ఇచ్చారు ఈ శిక్షణ కార్యక్రమంలో శిక్షకులుగా డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ఐ.ప్రకాష్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ అర్చన డాక్టర్ ఆచార్య ఫార్మసిస్ట్ సృజన లు పాల్గొన్నారు ఈ సందర్భంగా డీ ఎం హెచ్ ఓ డా సాంబ శివ రావు మాట్లాడు చూ భారతదేశము నుండి రక్తహీనతను పూర్తిగా తొలగించడం లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని ఈ ప్రోగ్రాం గురించి పిల్లలు గర్భిణీ స్త్రీలు యుక్త వయస్సు వారికి తగ్గట్టుగా మందుల పంపిణీ ఐరన్ మాత్రలు ఐరన్ సిరప్స్ సక్రమంగా పంపిణీ చేయుటకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో ఈదురు అనిల్ కుమార్ ఫార్మసిస్టులు బత్తిని సుదర్శన్ గౌడ్ యం.అవినాష్ వి.రాజేందర్ పూర్ణ చందర్ సుధారాణి కంప్యూటర్ నాగరాజు పి హెచ్ సి యూ పి హెచ్ సి ల ఫార్మసిస్ట్ లు వి సి సి యం లు అందరూ పాల్గొన్నారు.

# రైల్వే కార్మికులకు వసతులు కల్పించాలి

## మజ్దూర్ యూనియన్ సికిందరాబాద్ సెక్రెటరీ పీ.రవీందర్

## చర్లపల్లి రైల్వే స్టేషన్ ను సందర్శించిన మజ్దూర్ నాయకులు

**ఘట్కేసర్ద, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** రైల్వే కార్మికులందరికి అన్నీ రకాల మౌలిక వసతులు కల్పించాలని సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ సికిందరాబాద్ సెక్రెటరీ పిల్లలమర్రి రవీందర్ అన్నారు. రైల్వే కార్మికుల వసతుల పరిశీలనలో భాగంగా పీ. రవీందర్ మజ్దూర్ యూనియన్ నాయకులతో కలిసి గురువారం చర్లపల్లి రైల్వే స్టేషన్ ను సందర్శించారు. స్టేషన్ లో పని చేస్తున్న రైల్వే సిబ్బందితో సంభాషించి వారి ఫిర్యాదులను ప్రత్యక్షంగా సేకరించింది. కష్టపడి పనిచేసే మా రైల్వే ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి మరియు అందరికీ మెరుగైన పని పరిస్థితులు కల్పించాలని రైల్వే ఉన్నతాధికారులను కోరారు. కొత్తగా నిర్మించిన టెర్మినల్ లో ఉద్యోగులకు వసతి, క్యాంటీన్, ఇతర సౌకర్యాలను పూర్తి స్థాయిలో కల్పించాలన్నారు. ఇంజనీరింగ్ కార్మికులకు రెస్ట్ రూమ్ లు ఏర్పాటు చేయాలన్నారు. కార్మికులకు ఇబ్బందులు కలుగకుండా మజ్దూర్ యూనియన్ అండగా నిలబడుతుందని ఈ సంధర్బంగా రైల్వే కార్మికులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కరాటే శిక్షణతో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది

## విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే



**పెబ్బేరు, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** గోపాల్ పేట మండలం కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన కరాటే విన్యాసాలను చూసిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి విద్యార్థులను అభినందించారు. గురువారం గోపాల్ పేట మండల కేంద్రంలోని కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విద్యార్థినుల కరాటే ప్రదర్శన కార్యక్రమానికి ఆయన హాజరై విద్యార్థులు ప్రదర్శించిన, కర్ర సాము, చేతులపై నుంచి కారును తోలటం,పొట్టపై నుంచి మోటార్ సైకిల్ ను తోలడం,లాంటి తదితర విన్యాసాలను వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే విద్య నేర్చుకోవడం వలన ప్రతి ఒక్కరిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని దాని వలన దేన్నైనా సాధించగలమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విద్యార్థులకు ఉన్నత చదువులతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని ఇలాంటి క్రీడలను ప్రతి ఒక్కరు నేర్చుకోవాలని ఆయన సూచించారు. క్రీడాభివృద్ధికి తెలంగాణ రాష్ట్రం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని, క్రీడల తర్ఫీదు కోసం అధునాతన శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు. ఆసక్తి గల క్రీడాకారులను ఆయా క్రీడలలో తర్ఫీదునిచ్చి జాతీయ, అంతర్జాతీయ పోటీలకు సైతం ప్రభుత్వమే పంపేందుకు పూర్తిస్థాయిలో ప్రభుత్వమే సహాయ సహకారాలు అందిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో గోపాల్ పేట ఉమ్మడి మండలం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సత్యశీల రెడ్డి, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# ఘనంగా నగర ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం



**తిరుపతి, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** విద్యార్థులు చిన్నప్పటినుంచి క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవాలని తిరుపతి ఉప విద్యాశాఖ అధికారి బాలాజీ తెలిపారు. గురువారం కొర్లగుంట లోని నగరపాలక ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం ప్రధానోపాధ్యాయురాలు ఎం జ్యోతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉపవిద్య శాఖ అధికారి బాలాజీ, ఎంఈఓ 2 భాస్కర్ నాయక్, అక్కారం పల్లి ఎం సి పి ఎస్ స్కూల్ హెచ్ఎం హరిప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉప విద్యాశాఖ అధికారి బాలాజీ మాట్లాడుతూ పాఠశాలలో పిల్లలకు కావలసిన అన్ని మౌలిక సదుపాయాలు రాష్ట్ర ప్రభుత్వం కల్పించడం జరిగిందని, నాణ్యమైన విద్యను బోధించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారన్నారు. పిల్లలను పాఠశాలలకు విధిగా పంపే అలవాటును తల్లిదండ్రులు అలవర్చుకోవాలని,పాఠశాల ఆవరణం లోకి వచ్చిన తర్వాత వారికి విద్య బుద్ధులను నేర్పడం మా ఉపాధ్యాయుల వంతు అని చెప్పారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి టు భాస్కర్ నాయక్ మాట్లాడుతూ మొదటినుంచి కొర్లకుంట నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాలలో ఎక్కువ మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని విద్యార్థులకు అనుగుణంగా బోధన పద్ధతులను ఉపాధ్యాయులు బోధిస్తున్నారన్నారు. విద్యతో పాటు శారీరక దృఢత్వం ఏర్పడేందుకు ఆటల పోటీలు ప్రతిరోజు సాయంత్రం ఒక గంట పాటు నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. పాఠశాల వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధానోపాధ్యాయురాలు ఎం జ్యోతి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు గత వారం రోజులుగా విద్యార్థులకు క్రీడలతోపాటు సంస్కృతిక పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ జీవిత, విజయవాణి ప్రింటర్స్ ,విద్యాసంస్థల ప్రతినిధి మౌనిక ఆర్థిక సహకారంతో విద్యార్థులకు నోట్ బుక్స్, స్టోరీ బుక్స్ వితరణ చేయడం జరిగింది. అంగన్వాడి ఉపాధ్యాయురాలు శాంతి, విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

## నేలకొండపల్లి మండలం నాచేపల్లి గ్రామంలో

## రెవెన్యూ సదస్సు లిప్రారంభించిన ఇంచార్జ్ కలెక్టర్




**నెలకొండపల్లి, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని ఇంచార్జ్ కలెక్టర్ డా.పి.శ్రీజ తెలిపారు. గురువారం నేలకొండపల్లి మండలం నాచేపల్లి రైతు వేదికలో చేపట్టిన రెవెన్యూ సదస్సును ఇంచార్జ్ కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావియ్యకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, మ్యూటేషన్, ఆర్ఓఆర్ మార్పులు, చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్య లు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతిలో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యూటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని ఇంచార్జ్ కలెక్టర్ తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులను మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అధికారం చట్టంలో ఉందన్నారు. హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉండి రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించు కోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని ఇంచార్జ్ కలెక్టర్ అన్నారు. గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 113 దరఖాస్తులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు, రశీదులు అందజేశారు. రెవెన్యూ సదస్సును అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి సందర్శించి, దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. ఎన్ని దరఖాస్తులు వచ్చినవి, ఏ ఏ సమస్యలు ఎక్కువగా వస్తున్నవి అడిగి తెలుసు కున్నారు. రైతులకు చట్టంపై అవగాహన కల్పించి, వారి సమస్య పరిష్కారంపై భరోసా కల్పించాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్డీసి, పాలేరు నియోజక వర్గ ఇంచార్జ్ అధికారి ఎం.రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు,నేలకొండపల్లి బీ తదితరులు పాల్గొన్నారు.

# టిటిడి సేవలను.. అభినందించిన అసెంబ్లీ అంచనాల కమిటీ



**తిరుపతి, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** శ్రీవారి భక్తులకు టిటిడి అందిస్తున్న సేవలపై ఏపీ అసెంబ్లీ అంచనాల కమిటీ సంతృప్తిని వ్యక్తం చేసింది. గతంలో భక్తులకు అందిస్తున్న సేవలకు, ప్రస్తుతం అందిస్తున్న సేవలలో చాలా మార్పు కనిపిస్తోందని ఏపీ శాసనసభ అంచనాల కమిటీ ఛైర్మెన్ వేగుల్ల జోగేశ్వర రావు వెల్లడించారు. శ్రీవారి భక్తుల సేవ నిరంతరం సేవ అని, శ్రీవారి భక్తులకు మరింత నాణ్యంగా అందిస్తూ శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని సూచించారు. తిరుపతిలోని శ్రీ పద్మావతీ అతిథి గృహంలో గురువారం ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి ఏపీ అసెంబ్లీ అంచనాల కమిటీ సభ్యులు, అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏపీ అసెంబ్లీ అంచనాల కమిటీ ఛైర్మెన్ వేగుల్ల జోగేశ్వర రావు మాట్లాడుతూ అంచనాల కమిటీ చేసిన పలు సూచనలను పరిగణలోకి తీసుకుని మరింత నాణ్యంగా సేవలు అందించాలని సూచించారు. వైద్య సేవలపై అభినందనలు ఇటీవల తాను శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చానని, అనుకోకుండా అనారోగ్యానికి గురై తిరుమలలోని అశ్విని ఆసుపత్రిలో చేరగా వైద్య సేవలు చాలా నాణ్యతగా, సేవాతత్వంతో అందించారని ఏపీ అంచనాల కమిటీ సభ్యులు పెన్మత్స వరాహ వెంకట సూర్యనారాయణ రాజు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అశ్విని ఆసుపత్రి సిబ్బందిని ఆయన అభినందించారు. టిటిడిలో అమలవుతున్న సేవలపై సభ్యులు సంతోషం వ్యక్తం చేయగా, పరిశుభ్రత, పారిశుధ్యం తిరుమలలో పరిశుభ్రత, పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నా రని,భక్తులు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా సేవలు అందుతున్నాయన్నారు. వసతి గదుల నిర్వహణపై నిత్యం పర్యవేక్షణ ఉండాలని సభ్యులు సూచించారు. నవతరానికి శ్రీవారి వైభవాన్ని తెలియజేసేలా డిజిటల్ మీడియాను మరింత బలోపేతం చేయాలని సూచించారు. శ్రీవారి సేవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు శ్రీవారి సేవలను మరింత బలోపేతం చేస్తున్నామని టిటిడి ఈవో వెల్లడించారు. వివిధ విభాగాలలో నైపుణ్యం, నిపుణుల సేవలను అన్ని విభాగాలలో అమలు చేసేందుకు చర్యలు చేపడుతున్నామని ఈవో తెలిపారు. అదే విధంగా తిరుమలలో క్రమం తప్పకుండా టిటిడి సేవలపై ప్రకటనలు ఇవ్వాలని, టిటిడి వసతి గృహాలలో అన్ని చోట్ల శ్రీవేంకటేశ్వర స్వామి, శ్రీపద్మావతి అమ్మవారి చిత్ర పటాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్వామివారి కీర్తనలు, గోవింద నామావళిని రాత్రి 10 గం.ల వరకు వినిపించేలా చర్యలు తీసుకోవాలని సభ్యులు కోరగా, టిటిడి ఈవో సమాధానం ఇస్తూ, ఇప్పటికే ప్రత్యేక చర్యలు చేపట్టామని, మరింత పటిష్టంగా అమలు చేస్తామని ఈవో చెప్పారు. తిరుమలలో వసతి గదుల నిర్మాణాలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఈవో సమాధానం ఇస్తూ, కాలం చెల్లిన భవనాల స్థానంలో కొత్త భవనాలు, మరమ్మత్తులు మినహా హైకోర్టు నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మాణాలు చేపట్టలేదని వివరించారు. వసతి గదుల నిర్వహణపై నిత్యం పర్యవేక్షణ చేస్తున్నామని ఈవో తెలిపారు. కాషన్ డిపాజిట్ ను భక్తులకు సకాలంలో చెల్లించేందుకు మరింత పటిష్ట చర్యలు చేపట్టామన్నారు. ఒకరి పేరుతో వసతి గది తీసుకుని మరొకరు వచ్చి ఫేస్ రికగ్నిషన్ కోసం రావడం వల్ల చెల్లింపులో ఆలస్యం కావడం మినహా, కాషన్ డిపాజిట్ ను సంబంధిత వ్యక్తులకు సకాలంలో చెల్లింపు చేస్తున్నామన్నారు. వైకుంఠం -1, 2 లలో భక్తులకు అందిస్తున్న అత్యవసర వైద్య సేవలపై సభ్యులు అడిగి తెలుసుకున్నారు. శ్రీవాణి ట్రస్ట్ పై సభ్యులు అడిగిన సమాచారాన్ని సభ్యులకు ఈవో తెలియజేశారు. టిటిడి ఆధ్వర్యంలో చేస్తున్న స్వామివారి, అమ్మవారి రాతి విగ్రహాల తయారీ, పంపిణీ వివరాలను సభ్యులు అడగగా, ఈవో మాట్లాడుతూ హిందూ ఆలయాలకు 5 అడుగుల లోపు స్వామివారు, అమ్మవారి విగ్రహాలను ఉచితంగా అందిస్తామని, ఏపీ, తెలంగాణ రాష్ట్రాలలో ఎస్సీ, ఎస్టీ, మత్స్యకారుల ప్రాంతాలలో ఉచితంగా సప్లయ్ చేస్తామని ఈవో చెప్పారు. తిరుమలలో భక్తులకు అందిస్తున్న సేవలపై శాఖల వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి ఏపీ అంచనాల కమిటీ సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ అంచనాల కమిటీ సభ్యులు భూమా అఖిలప్రియ, నిమ్మక జయకృష్ణ, మద్దిపాటి వెంకటరాజు, డా.వాల్మీకి పార్థసారథి, పాశిం సునీల్ కుమార్, ఏలూరు సాంబశివరావు, వరుదు కళ్యాణి, పెన్మత్స వరాహా వెంకటసూర్య నారాయణ రాజు, టిటిడి జేఈవో వి.వీరబ్రహ్మం, సీఈ సత్యనారాయణ తదితర అదికారులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుంది

## పదేళ్ల కేసీఆర్ పాలనలో గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందాయి

## బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు పెద్ద ఎత్తున తరలి రండి

## పాలేరు సన్నాహక సమావేశంలో మాజీ ఎంపీ నామ





**ఖమ్మం, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు తాగుకి, సాగుకి నీరు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్న రోజుల్లో మన నాయకుడు కేసీఆర్ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టిన తరువాత రైతులు, బడుగు బలహీన వర్గాలు, పేదవాడి కష్టాలు తీరాలని,రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయాలని కేసీఆర్ కంకణం కట్టుకొని పదేళ్లల్లో దేశానికే ఆదర్శంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారని బీఆర్ఎస్ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు తెలిపారు. గురువారం తిరుమలాయపాలెం మండలంలో బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు సన్నాహకంగా మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన పాలేరు నియోజకవర్గ స్థాయి సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో రైతులు ఆనందంగా పంట సాగు చేశారని రాష్ట్రం అభివృద్ధిలో పరుగెడుతున్న సమయం లో కాంగ్రెస్ నాయకులు ఆరు గ్యారెంటీల పేరుతో మాయమాటలు, మోసపు మాటలు చెప్పే సరికి ప్రజలు కూడా మోసపోయారని పేర్కొన్నారు. ఎన్నికల్లో వాళ్లు ఇచ్చిన హామీలు ఉచిత బస్సు తప్ప మరే హామీ అమలు చేయలేదని ఆరోపించారు. ఓడినప్పటికీ అందరికీ అండగా ఉంటామని మళ్లీ తిరిగి రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని స్పష్టం చేశారు. 27న వరంగల్ లో జరిగే పార్టీ రజతోత్సవ సభకు పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు, జెడ్పి మాజీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, తాళ్లూరు జీవన్ కుమార్, ఉప్పలపాటి వెంకటరమణ, బిచ్చాల తిరుమలరావు, బెల్ల%శీ% వేణుగోపాల్, ఉన్న బ్రహ్మయ్య, వేముల వీరయ్య, మాజీ జడ్పిటిసి వరప్రసాద్, మాజీ ఎంపీపీ బెల్లం ఉమ, ఆసిఫ్ పాషా, మల్లీడి వెంకన్న, కొండబాల వెంకన్న, లక్ష్మణ్, మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాలడుగులో నీళ్లబోరును ప్రారంభించిన ఎమ్మెల్యే




**మోత్కూరు, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** మండలంలోని పాలడుగు గ్రామంలో ఏర్పాటు చేస్తున్న వాటర్ ప్లాంట్ కు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ గురువారం నీళ్ల బోరును ప్రారంభించారు. గత రెండు నెలల క్రిందట ప్రజా పాలన కార్యక్రమానికి గ్రామ సభకు ముఖ్య అతిథులుగా స్థానిక శాసన సభ్యులు,జిల్లా కలెక్టరు వచ్చిన సందర్భంగా నేషనల్ హైవే 930పి నెంబరు గ్రామం మీదుగా రహదారి ఉన్నది. రహదారికి అవతల వైపు వాటర్ ప్లాంట్ ఉండగా త్రాగు నీరు తెచ్చుకొనుటకు రోడ్డు అవతలి నుండి రోడ్డు ఇవతలి వైపుకి రావడానికి ఇబ్బంది వుందని గ్రామ ప్రజలు ఎంఎల్ఏ దృష్టికి తీసుకెళ్ళారు. ప్రజల ఇబ్బందులను గమనించిన ఎంఎల్ఏ తక్షణమే జిల్లా కలెక్టరు సారధ్యంతో వెంటనే ప్లాంట్ నిర్మించాలని అన్నారు. అందులో భాగంగా గురువారం వాటర్ ప్లాంట్ నిర్మాణం కోసం బోరు వేసే ప్రక్రియను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ఛైర్మెన్ పేలపూడి వెంకటేశ్వర్లు,మార్కెట్ డైరెక్టర్ కొంపెల్లి లలిత,జిల్లా కాంగ్రెస్ నాయకులు గుర్రం లక్ష్మీనరసింహ రెడ్డి,గ్రామ మాజీ సర్పంచ్ మర్రిపెల్లి యాదయ్య,మాజీ ఎంపీటీసీ అంతటి నర్సయ్య,మాజీ సర్పంచ్ ముక్కముల వీరయ్య,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు,మాజీ ఉప సర్పంచ్ ఎడ్ల భగవంత్,గ్రామ శాఖ అధ్యక్షులు అంతటి వెంకటయ్య,నాయకులు బద్ధం యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యులుగా మందడపు రాణి

## ఏఐకెఎస్ జాతీయ కార్యవర్గ సభ్యులుగా బాగం

## జాతీయ కౌన్సిల్ సభ్యులుగా గోవిందరావు, మందడపు రాణి



**ఖమ్మం, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** అఖిల భారత కిసాన్ సంఘ్ (ఏఐకెఎస్) జాతీయ కార్యవర్గ సభ్యులుగా ఖమ్మం జిల్లాకు చెందిన బాగం హేమంతరావు ఎన్నికయ్యారు. ఏఐకెఎస్ 30వ జాతీయ మహాసభలు తమిళనాడు రాష్ట్రం నాగపట్నంలో ఈనెల 15 నుండి 17 వరకు జరిగాయి. చివరి రోజున నూతన నాయకత్వాన్ని ఎన్నుకున్నారు. 36 మందితో జాతీయ కార్యవర్గం 115 మందితో జాతీయ కౌన్సిల్ను ఎన్నుకున్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి జాతీయ కార్యవర్గ సభ్యునిగా, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు ఎన్నికయ్యారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం ముటాపురంలో రైతు కుటుంబంలో జన్మించిన హేమంతరావు విద్యార్థి దశ నుంచి వామపక్ష ఉద్యమంలో పనిచేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శిగా,ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా పని చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యదర్శిగా సుదీర్ఘ కాలం పనిచేసిన హేమంతరావు ప్రస్తుతం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యునిగా, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ వ్యవసాయ రంగం సంక్లిష్ట స్థితిని ఎదుర్కొంటున్న ప్రస్తుత తరుణంలో వ్యవసాయ రంగ పరిరక్షణ లక్ష్యంగా ఏఐకెఎస్ ఆధ్వర్యంలో రైతాంగ ఉద్యమాలు నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు. పాలకుల రైతాంగ వ్యతిరేక విధానాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తామని ఆయన తెలిపారు. జాతీయ కౌన్సిల్ సభ్యులుగా, ఏఐకెఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు, మందడపు రాణి,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతు సంఘం కార్యదర్శి ముత్యాల విశ్వనాథం ఎన్నికయ్యారు.



నారాయణపేట జిల్లాలో ప్రధాన న్యాయమూర్తిగా పని చేసి మహబూబా బాద్ జిల్లాకు బదిలీపై వెళ్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీని గురువారం కోర్టు కార్యాలయంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ పూల మొక్క అందించి శుభాకాంక్షలు తెలిపారు.

– నారాయణపేట, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):

# ప్రభుత్వ స్థలాలు కబ్జా చేస్తే క్రిమినల్ కేసులు

### కళ్యాణపురి సర్వేనెంబర్ 789/1లో ప్రభుత్వ హెచ్చరిక బోర్డు



**ఉప్పల్, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** ప్రభుత్వ స్థలాల రక్షణకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఉప్పల్ ఎమ్మార్వో టి.వాణిరెడ్డి పేర్కొన్నారు, గురువారం ఉప్పల్ ఎమ్మార్వో టి,వాణిరెడ్డి,డిప్యూటీ తహసిల్దార్ సునీల్ కుమార్‌ల ఆదేశాల మేరకు ఉప్పల్ ఆర్.ఐ సామ్సన్ పాల్, జూనియర్ అసిస్టెంట్లు ఎం, అలివేలు, వెంకన్న, రెవెన్యూ అధికారులు మేడ్చల్–మల్కాజ్గిరి జిల్లా ఉప్పల్ మండల పరిధిలోని ఉప్పల్, కళ్యాణపురి,సీతారామ కాలనీలోని సర్వేనెంబర్ 789/1లో ప్రభుత్వ హెచ్చరిక బోర్డు పెట్టడం జరిగింది.ఉప్పల్ మండల పరిధిలోని ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు రెవెన్యూ నడుం బిగించింది. బోర్డులను తొలగిస్తే కఠిన చర్యలు ఉంటాయని వారు హెచ్చరించారు. భూములను ఎవరు ఆక్రమించిన,ఆక్రమించేందుకు ప్రయత్నించిన కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేసి విక్రయానికి పాల్పడ్డ నిర్మాణాలు చేసిన ఊరుకునే ప్రసక్తే లేదని, అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.


# జిల్లా న్యాయ మూర్తులకు ఘనంగా వీడ్కోలు



**కరీంనగర్, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** కరీంనగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల బదిలీ అయిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి ప్రతిమ, ఎసిబి జడ్జి కుమార్ వివేక్, ఫ్యామిలీ కోర్టు జడ్జి లక్ష్మి కుమారి లను ఘనంగా సన్మానించి వీడ్కోలు తెలిపారు. అసోసియేషన్ అధ్యక్షుడు లింగంపల్లి నాగరాజు ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్ ల ఆధ్వర్యంలో కార్యవర్గం జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయ సేవాసదన్ భవనంలో గురువారం ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో ముగ్గురు న్యాయమూర్తులను మెమొంటో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న జిల్లా జడ్జి ప్రతిమ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాకు ఎంతో గుర్తింపు ఉందని, ఇక్కడ వృత్తిపరంగా తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని, తనకు సహకరించిన విధంగానే ఇతర న్యాయమూర్తులకు కూడా కేసుల పరిష్కారాలలో పూర్తి సహకారాన్ని అందించాలని ఆమె న్యాయవాదులను కోరారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు లింగంపల్లి నాగరాజు, సీనియర్ న్యాయవాదులు డీ మల్లయ్య, పి సజన్ కుమార్, కే సంజీవరెడ్డి, కొరివి వేణుగోపాల్, బాస సత్యనారాయణకుసుంబ కృష్ణ రావు సిహెచ్ రమేశ్ లు బదిలీ అయిన న్యాయమూర్తులు అందించిన సేవల గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు వెంకటేష్ నీరజ, శ్రీలేఖ,వాణి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వెంకటేష్, మెజిస్ట్రేట్లు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు ఆరెల్లి రాములు,కుమార్, గౌరు రాజిరెడ్డి, అసోసియేషన్ ఉపాధ్యక్షులు చందా రమేష్ సంయుక్త కార్యదర్శి సిరికొండ శ్రీధర్,కోశాధికారి ముద్దసాని సంపత్,మ హిళా ప్రతినిధి రజిని ఇతర కార్యవర్గ సభ్యులు, సీనియర్ జూనియర్ న్యాయవాదులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో చేతన్ రెడ్డి మృతి





**రాజేంద్రనగర్, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** మొయినాబాద్ భాస్కర కాలేజీలో పరీక్ష రాసి తిరిగి వెళుతున్న సమయంలో విద్యుత్ తీగలు తగిలి చేతన్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఇబ్రహీంపట్నం వాసి అయిన చేతన్ రెడ్డి(26) వృత్తిరీత్యా సాఫ్ట్వేర్ ఉద్యోగి. మొయినాబాద్ భాస్కర మెడికల్ కాలేజీలో పరీక్ష రాసేందుకు తన భార్య రౌతు బిందును ద్విచక్ర వాహనంపై తీసుకెళ్లి అనంతరం తిరిగి ఇబ్రహీంపట్నం వెళుతుండగా మార్గమధ్యలోని పెద్ద షాపు చేరుకోగానే అక్కడ గోనెల యాదయ్యకు చెందిన మామిడి తోట వద్ద ఆగి మామిడి పండ్లను కొనుగోలు చేసి తిరిగి బయటకు వస్తున్న నేపథ్యంలో ప్రహరీ గోడకు ఆనుకొని ఉన్న ట్రాన్స్ఫార్మర్ విద్యుత్ తీగలు చేతన్ రెడ్డికి తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. భార్య రౌతు బిందు ఫిర్యాదు మేరకు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి తెలిపారు.

## భూ భారతితో... రైతుకు భూమికి ఉన్న

# బంధం బలోపేతం

- ధరణి ఉన్నప్పుడు ప్రజలే అధికారుల వద్దకు వెళ్లాల్సి వచ్చేది
- భూభారతిలో అధికారులే ప్రజల వద్దకు వచ్చి పరిష్కరిస్తారు
- భూ భారతి పోర్టల్ దేశానికి రోల్డ్ మోడల్ గా నిలుస్తుంది
- రాష్ట్ర రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**మద్దూర్, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** దేశంలో భూభారతి చట్టం రోల్డ్ మోడల్ గా నిలుస్తుందని రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, పౌర సమాచార సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రతి రైతుకు భరోసా, భద్రత కల్పించాలని ఎన్నో రాత్రులు నిద్ర పోకుండా మేధావులతో కలిసి భూభారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు. భూభారతి చట్టంపై అవగాహన కల్పించేందుకు పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన నారాయణపేట జిల్లాలోని మద్దూరు మండలం ఖాజీపూర్ గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన భూ భారతి రెవెన్యూ సదస్సులో మంత్రి పొంగులేటి మాట్లాడారు. గత ప్రభుత్వం తెచ్చిన ధరణి చట్టానికి, భూభారతి చట్టానికి ఎంతో తేడా ఉందని, భూభారతి చట్టం రైతు భూ సమస్యకు పరిష్కారం చూపుతుందన్నారు. తమ భూములు ధరణి వల్ల ఇంకా తమ పేరిట నమోదు కాలేదని ప్రతి పక్ష శాసన సభ్యులే అసెంబ్లీలో తనను అడిగారని, కానీ ప్రతి పక్ష నేత శాసన సభలో భూభారతి చట్టానికి ఆమోదం తెలపకుండా అడ్డు పడ్డారని విమర్శించారు. ధరణి చట్టం వల్ల ప్రజలు అధికారుల వద్దకు వెళ్లాల్సి ఉండేదని, కానీ భూభారతి చట్టం వల్ల ప్రజల వద్దకే అధికారులు వారి వారి గ్రామాలకు వచ్చి ఒక్క రూపాయి తీసుకోకుండా భూ సమస్యలను పరిష్కరిస్తారని మంత్రి తెలిపారు. రైతుకు, భూమికి మధ్య ఉన్న బంధాన్ని ఈ చట్టం ధృడం చేస్తుందన్నారు. గత ప్రభుత్వం ధరణితో వేలాది ఎకరాలను కొల్లకొడితే, భూ భారతి ద్వారా అర్హులైన పేదలకు భూములు పంచాలనే ఆలోచన తమ ప్రజా ప్రభుత్వానిది అన్నారు. అసైన్డ్ భూములకు కూడా హక్కులు కల్పిస్తామన్నారు. గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను, వీఆర్ఏ వీఆర్వో వ్యవస్థను కుప్ప కూల్చిందని, కానీ ఈ ప్రజా ప్రభుత్వంలో గ్రామానికి ఒక రెవిన్యూ అధికారిని నియమించి, అర్హులైన వారిని మళ్లీ తీసుకువచ్చి గ్రామాల్లో ఇలాంటి భూ సమస్య ఉన్నా అక్కడే పరిష్కారం చూపిస్తామన్నారు. కోర్టులో లేని ప్రతి భూ సమస్యను పరిష్కరించడమే భూభారతి ముఖ్య ఉద్దేశమన్నారు. ఎవరి పేరుతో ఎంత భూమి ఉందో అది వారికే చెందేలా చూస్తామన్నారు. మొదటి విడత 6 వేల మంది లైసెన్స్ డ్ సర్వేయర్లను ఏర్పాటుచేసి వారికి శిక్షణ ఇచ్చి మ్యాప్‌పై సర్వేయర్ సంతకంతో కంప్యూటర్‌లో అప్లోడ్ చేయడం జరుగుతుందన్నారు. తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో, మన స్వాక్షిగా పేదవారికి మేలు చేయాలని అద్భుతమైన ఈ చట్టాన్ని చేసుకున్నామని ఆయన తెలిపారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవలే కలెక్టర్లను పిలిచి భూ భారతి చట్టం ద్వారా రైతుల భూ సమస్యలను పరిష్కరించాలని స్పష్టంగా చెప్పారన్నారు. మొదటగా 4 మండలాలను ఫైలెట్‌గా తీసుకున్నామని, మే1 నుంచి రాష్ట్రంలోని అన్ని మండలాలకు జిల్లా కలెక్టర్లు వెళ్లి ఈ చట్టం గురించి ప్రజలు, రైతులకు అవగాహన కల్పిస్తారన్నారు. అయితే జూన్ 2 లోపు ఎంపిక చేసిన మొదటి నాలుగు ఫైలెట్ గ్రామాల సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు. ఆ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మండలం, ప్రతి రెవెన్యూ గ్రామానికి ఇదే పద్ధతిలో అధికారులే రైతుల వద్దకు వస్తారన్నారు. భవిష్యత్తులో ఇబ్బందులు రాకుండా ప్రతి రైతుకు పూర్తి భద్రత కల్పిస్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ రాజ్యం ప్రజలకు అండగా ఉంటుందన్నారు. తాము అమలు చేస్తున్న కొత్త భూభారతి చట్టాన్ని ప్రతిపక్షంలో ఉన్న వాళ్లు కూడా వినియోగించుకోవచ్చని మంత్రి సూచించారు. తమ భూ సమస్యల గురించి తనతో చెప్పిన ప్రతి పక్ష ఎమ్మెల్యేలు, చెప్పని వారు కూడా కొత్త చట్టం వినియోగించుకుని సమస్యలు పరిష్కరించుకోవచ్చని సలహా ఇచ్చారు. ధరణితో ప్రజలకు ఎంతో ఘోష పెట్టారో భూ భారతి అమలు లోకి వచ్చిన తర్వాత తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, జిల్లా ఎమ్మెల్యే లు డాక్టర్ వాకిటి శ్రీహరి, డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి, బాలల హక్కుల కమిషన్ చైర్ పర్సన్ సీతాదయాకర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయ్ కుమార్, కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎనుముల తిరుపతి రెడ్డి, భూభారతి ప్రత్యేక అధికారి యాదగిరి, ప్రిన్సిపల్ సెక్రెటరీ రెవిన్యూ శాఖ, జ్యోతి బుద్ధ ప్రకాష్ ఐ ఏ ఎస్, ప్రిన్సిపాల్ సెక్రటరీ రెవిన్యూ శాఖ,సీసీ ఎల్ ఏ సెక్రెటరీ మంద మకరంద్ ,జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్,జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలోమ్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, న్యాయవాది భూమి సునీల్, ఆర్డీఓ రామచందర్ నాయక్, డిసిసి అధ్యక్షుడు ప్రశాంత్ కుమార్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# బెట్టింగ్ యాప్‌కు విద్యార్థి బలి

- 98,200 రూపాయలు
- పోగొట్టుకుని ఆత్మహత్య చేసుకున్న పవన్
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు




**రాజేంద్రనగర్, ఏప్రిల్ 17(నిఘా న్యూస్):** బెట్టింగ్ యాప్‌లో 98,200 రూపాయలను పోగొట్టుకుని పవన్ అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావు,తెలిపిన వివరాల ప్రకారం. గద్వాల్ వాసి అయిన పేద్ద నర్సిములు కుమారుడు పవన్, హైదరాబాద్ నగరంలోని మాసాబ్ ట్యాంక్ జే.న్.టి. యులో ఎంటెక్ చదువుతు,అత్తాపూర్‌లోని, ఓ అద్దే ఇంట్లో, స్నేహితులైన గౌతమ్, రోహిత్‌లతో కలసి ఉంటున్నాడు. పవన్ తన తండ్రికి ఫోన్ చేసి బెట్టింగ్ యాప్‌లో 98,200రూపాయలను పోగొట్టుకున్నాని చెప్పాడు.తీవ్ర మనస్థాపానికి గురై ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. తన వద్ద ఉన్న ఐఫోన్, రాయల్ ఎన్ ఫీల్డ్ బైక్ ను అమ్ముకొని బెట్టింగ్ కు పాల్పడ్డాడు. తల్లిదండ్రులు పంపిన డబ్బులను సైతం బెట్టింగ్‌లో పెట్టి నష్టపోయాడు. ఇందులో ఎలాంటి లాభం రాక పోవడంతో తీవ్ర మనస్థాపం చెంది బలవన్మరణానికి పాల్పడ్డాడు. నర్సిములు మేనల్లుడు శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

### బెట్టింగ్ యాప్ లకు దూరంగా ఉండాలి

విద్యార్థులపై ఎన్నో ఆశలు పెట్టుకొని లక్షల రూపాయలను వెచ్చించి చదువులు చెప్పిస్తూ తమ పిల్లలు ఉన్నత స్థానంలో ఉండాలని తమ తల్లిదండ్రులు ఎంతో కష్టపడుతూ చదివిస్తున్నారని, వారి ఆశలను అడి ఆశలు చేస్తూ తమ బంగారు భవిష్యత్తులను నాశనం చేసుకుంటున్నారని అన్నారు.యువత తమ లక్ష్య సాధన దిశగా ఉంటూ తమ తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చేందుకు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సూచించారు. అంతేకానీ బెట్టింగ్ యాప్ లు,గంజాయి మత్తులో పడి యువత తమ బంగారు జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు.

## నంతబాబు డోర్ డెలివరీ కేసులో...

# న్యాయవాదిగా ముప్పాళ్ళ నియామకం



**గోకవరం, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన వైసీపీ ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్ అలియాస్ అనంత బాబు డోర్ డెలివరీ కేసులో న్యాయ విచారణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. ఈ న్యాయ విచారణలో ప్రాసిక్యూషన్‌కు సహాయం చేయడానికి ప్రత్యేక న్యాయవాదిగా సీనియర్ న్యాయవాది, ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ మెంబర్, మానవ హక్కుల రక్షణ కోసం సుదీర్ఘంగా పోరాటం చేస్తున్న ముప్పాళ్ళ సుబ్బారావును నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 538 ని విడుదల చేసింది. కాకినాడకు చెందిన దళిత యువకుడు వీధి సుబ్రహ్మణ్యాన్ని అత్యంత దారుణంగా హత్య చేసి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంత బాబుపై కాకినాడ జిల్లా పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే అప్పట్లో పోలీసుల వైఖరిపై తీవ్రస్థాయిలో రాష్ట్ర వ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తాయి. దళిత యువకుడు వీధి సుబ్రహ్మణ్యం కుటుంబానికి ముప్పాళ్ళ సుబ్బారావు అండగా నిలిచారు. వీధి సుబ్రహ్మణ్యం కుటుంబానికి న్యాయస్థానాల్లో పోరాటం చేసేందుకు నేనున్నానంటూ నిలబడ్డారు. ముప్పాళ్ళ సుబ్బారావు మడమతిప్పని పోరాటం వల్ల ఎమ్మెల్సీ అనంత బాబుకు స్థానిక న్యాయస్థానాల్లో బెయిల్ లభించలేదు. చివరికి సుప్రీంకోర్టు వరకు వెళ్లాల్సి వచ్చింది. ప్రస్తుతం అనంత బాబు బెయిల్ పై ఉన్నారు. ఈ కేసును రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బాధితులకు న్యాయం జరిగేలా విచారణకు ఆదేశిస్తారని భావిస్తూ వచ్చారు. సరిగ్గా ఇప్పుడు అదే జరిగింది. తీవ్ర సంచలనం సృష్టించిన ఈ కేసులో ప్రత్యేక కౌన్సిల్ ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఒక న్యాయవాదిగా స్వచ్ఛమైన ట్రాక్ రికార్డు కలిగిన ముప్పాళ్ళ సుబ్బారావును ఈ కేసులో సహాయం చేయడానికి ప్రత్యేక న్యాయవాదిగా నియమించడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం అవుతోంది. ఎమ్మెల్సీ అనంత బాబు కేసులో న్యాయం గెలుస్తుందన్న నమ్మకం ఇప్పుడు వీధి సుబ్రహ్మణ్యం కుటుంబంతో పాటు దళితుల్లోనూ కలుగుతోంది.

# జైలర్ నిర్లక్ష్యంతోనే ఖైదీ మృతి





### పోలీస్ స్టేషన్ ముందు గ్రామస్తుల బైఠాయింపు

**లోకేశ్వరం ముధోల్, ఏప్రిల్ 17(నిఘా న్యూస్):** ఆదిలాబాద్ జైల్లో ముధోల్ మండల కేంద్రానికి చెందిన సిందే సాయినాథ్(32) ఖైదీగా ఉన్న వ్యక్తి చనిపోవడంతో ఒక్కసారిగా కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పోలీస్ స్టేషన్ ముందు న్యాయం కావాలని బైఠాయించారు. సిందే సాయినాథ్ అనుమానాస్పద మృతికి జైలరే కారణమని ఆరోపించారు. కుటుంబ సభ్యులు తెలిపిన ప్రకారం గత ఫిబ్రవరి నెలలో ఒక కేసు విషయంలో సిందే సాయినాథ్ తో పాటు ముగ్గురు వ్యక్తులు ఆదిలాబాద్ జైలుకు తరలించారు. అప్పటి నుండి జైలుకు వెళ్లి చూడడానికి జైలర్ అనుమతి ఇవ్వలేదని పేర్కొన్నారు. నాలుగు సార్లు బెయిల్ కు దరఖాస్తు చేసుకున్నా బెయిలు మంజూరు కాలేదు. చనిపోయిన తర్వాత చాకచక్యంగా బెయిల్ మంజూరు చేశారని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఆరోపించారు. జైలులో ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండడంతో రిమ్స్ ఆస్పత్రికి తీసుకువెళ్లగా హైదరాబాద్ గాంధీకి రెఫర్ చేశారు. సిందే సాయినాథ్ ఆరోగ్యం బాగాలేదని, రెండు రోజుల క్రితం ఆదిలాబాద్ జైలు నుండి సమాచారం రాగానే హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి వెళ్లామని, అప్పుడు సిందే సాయినాథ్ ను కాళ్లకు గోలుసులతో కట్టేసి ఉంచారని తెలిపారు. పూర్తి స్పృహలో లేకుండా ధీనావస్థలో ఉన్నాడని తెలిపారు. జైలుకు వెళ్లే ముందు పూర్తి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, జైలుకు ఆరోగ్యంగా వెళ్లిన వ్యక్తి చనిపోవడం ఏమిటని ప్రశ్నించారు. జైలర్ పూర్తి నిర్లక్ష్యంతోనే జైలులో ఉన్న సిందే సాయినాథ్ చనిపోయాడని అన్నారు. వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చి, ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మృతునికి భార్య, ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. చట్టపరంగా జ్యుడీషియల్ దర్యాప్తు జరుగుతుంది.. సి.ఐ మల్లేష్, ఎస్సై సంజీవ్ ఆదిలాబాద్ జైలులో రిమాండ్‌లో ఉన్న ఖైదీ చనిపోవడం వల్ల చట్టపరంగా జ్యుడీషియల్ దర్యాప్తు జరుగుతుందని సిఐ మల్లేష్, ఎస్సై సంజీవ్ పేర్కొన్నారు.

## మ్మెల్యే కాలేరుపై... కార్పొరేటర్ భర్త ఫిర్యాదు

### గోల్నాక నుండి తన సతీమణి కార్పొరేటర్ గా పోటీ చేస్తుందని ప్రకటించిన ఎమ్మెల్యే

### మాజీ మంత్రి కేటీఆర్ ను కలిసిన దూసరి శ్రీనివాస్



**అంబర్‌పేట, ఏప్రిల్ 17(నిఘా న్యూస్):** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ను గురువారం ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు, కార్పొరేటర్ భర్త దూసరి శ్రీనివాస్ గౌడ్ తెలంగాణ భవన్ లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ వ్యవహార శైలిపై కేటీఆర్ కు దూసరి ఫిర్యాదు చేశారు. ఇటీవల జరిగిన గోల్నాక డివిజన్ కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను దూసరి కేటీఆర్ దృష్టికి తీసుకువచ్చారు. సెట్టింగ్ కార్పొరేటర్ ను పక్కనబెట్టి తన భార్య కాలేరు పద్మ ఈసారి జిహెచ్ఎంసి ఎన్నికల్లో గోల్నాక డివిజన్ నుంచి పోటీ చేస్తుందని ఎమ్మెల్యే కార్యకర్తలకు చెప్పినట్లు దూసరి కేటీఆర్ కు వివరించారు. దీనిపై స్పందించిన మాజీ మంత్రి కేటీఆర్ పార్టీ టికెట్ అనేది అధిష్టాన వర్గం నిర్ణయిస్తుందని, దీనిపై ఎవరు ఇష్టం వచ్చినట్లు వారు మాట్లాడడం సరైనది కాదని కేటీఆర్ అన్నట్లు దూసరి మీడియాకు తెలిపారు. నీ పని నువ్వు చేసుకో, డివిజన్ లో పార్టీ బలోపేతానికి కృషి చెయ్ నీకు నేనున్నానని కేటీఆర్ తనకు భరోసా ఇచ్చినట్లు దూసరి తెలిపారు. పార్టీ టికెట్ విషయంలో ఎవరి గురించి ఆలోచించాల్సిన అవసరం లేదని, ప్రజల గురించి డివిజన్ అభివృద్ధి గురించి పోరాడాలని సూచించినట్లు చెప్పారు. ఎవ్వరో స్టేట్మెంట్ ఇస్తే వాటిని పట్టించుకోవాల్సిన అవసరం లేదని కేటీఆర్ తనకు చెప్పినట్లు ఆయన వివరించారు.

# ఎండు గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు



**ఉప్పల్, ఏప్రిల్ 17 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి ఏ ఈ ఎస్ పర్యవేక్షణలో గురువారం ఉప్పల్ ఎక్సైజ్ అధికారులు మల్లాపూర్, ఉప్పల్ పరిసర ప్రాంతాల్లో గంజాయి అమ్మకాలు చేస్తున్న ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్దనుండి 1.227 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. శివాలయం వెనకాల ఉన్న మున్సిపల్ గ్రౌండ్ మల్లాపూర్ లో బొల్లారంకు చెందిన సతీష్ కుమార్ మట్ట ను అదుపులోకి తీసుకొని అతని వద్ద వద్ద 1.227 కిలోల గంజాయి స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు . తదుపరి నిందితుడిని విచారణ జరపగా అతను ఒరిస్సా బార్డర్ నుండి ఎండు గంజాయిని కొనుగోలు చేసినట్లు అంగీకరించాడు. దానిని అవసరమైన వారికి ఎక్కువ ధరకు విక్రయించి లాభం పొందుతున్నాడు. ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ బి. ఓంకార్, శ్రీనివాసులు, ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్, ఉప్పల్ ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com